



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 27 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 2 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 27 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 2 OCTOBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## ఎక్కువమంది ఎంపీలను గెలిపించి మంచి పనిచేశారు



- నిన్న కర్నూలు జిల్లా పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం
- గ్రామసభలో మాట్లాడుతూ జగన్ పై విమర్శలు
- చెయ్యరాని పాపాలు, చెయ్యరాని తప్పులు చేశాడని వ్యాఖ్యలు
- ఇలాంటి వ్యక్తిని ఎక్కడా చూడలేదని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ (అక్టోబరు 1) కర్నూలు జిల్లా పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని మండిపడ్డారు. జగన్ వెళుతూ వెళుతూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారని ఆరోపించారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు.

కానీ ప్రజలు ఎన్నికల్లో ఎంతో చైతన్యంతో ఓట్లు వేసి కూటమికి విజయం అందించారని కొనియాడారు. కూటమి తరపున ఎక్కువమంది ఎంపీలను గెలిపించి మంచి పని చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ రూ.4 వేలు చేశామని, ఇప్పుడు ఒకటో తేదీ నాడే అధికారులు మీ ఇంటికొచ్చి పెన్షన్లు ఇస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పెన్షన్ల పంపిణీని శాశ్వతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఇప్పుడు ఉద్యోగులకు నెలనెలా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని, ఇక నుంచి జీతాల కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెప్పారు.

అతడిని (జగన్) తాను పాబ్లో ఎస్కోబార్ తో పోల్చుతుంటానని, ఎస్కోబార్ పెద్ద స్మగ్లర్ అని, అమెరికాకు మత్తుపదార్థాలు స్మగ్లింగ్ చేసేవాడని వెల్లడించారు. ఎవరైనా ఎదురుతిరిగితే వివేకానందరెడ్డి మాదిరిగా ఎగిరిపోయేవాళ్లని వ్యాఖ్యానించారు. ఎస్కోబార్ ఇలాంటివి ఎన్నో చేసేవాడని, ఇతను (జగన్) కూడా ఎస్కోబార్ లాంటి వ్యక్తి అని చంద్రబాబు విమర్శించారు.

తన జీవితంలో అనేకమంది రాజకీయనేతలను చూశాను కానీ, ఇలాంటి వ్యక్తిని మాత్రం ఎక్కడా చూడలేదని అన్నారు. సొంత బాబాయ్ నే లెక్కలోకి తీసుకోని వ్యక్తి... మిమ్మల్ని, నన్ను లెక్కలోకి తీసుకుంటాడా అని వ్యాఖ్యానించారు. ఇతను చెయ్యరాని పాపాలు చేశాడని, చెయ్యరాని తప్పులు చేశాడని చంద్రబాబు ఘాటుగా విమర్శించారు. అయితే ఆ పాపాలు ప్రజల పట్ల శాపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## సుప్రీంకోర్టు ఎఫెక్ట్ తో సిట్ కు బ్రేక్..

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ దర్యాప్తు నిలిపివేత

- శ్రీవారి లడ్డూలో జంతు కొవ్వు
- గత మూడ్రోజులుగా సిట్ విచారణ
- మొన్న సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణ అనంతరం సిట్ దర్యాప్తు కొనసాగుతుందన్న డీజీపీ

వివరాలు 2లో..



## కానిస్టేబుల్ అభ్యర్థులకు శుభవార్త "

2022లో... 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్



- ప్రిలిమ్స్ నిర్వహించి రిజల్ట్స్ కూడా వెల్లడించిన ప్రభుత్వం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో నిలిచిన రిక్రూట్ మెంట్
- ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో రిక్రూట్ మెంట్ కొనసాగింపు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఏడాదిన్నర క్రితం నిలిచిపోయిన కానిస్టేబుల్ నియామకాలను కూటమి ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది. దీనిపై ఏపీ హెూంమంత్రి అనిత మాట్లాడారు. 6,100 కానిస్టేబుల్ పోస్టుల నియామకంలో తదుపరి పరీక్షలను

వివరాలు 2లో..

## రిపోర్ట్ ఆధారంగానే చంద్రబాబు మాట్లాడి ఉంటారు



- తిరుమల లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలపై పురందేశ్వరి స్పందన
- అధికారులతో సమీక్ష తర్వాతే మాట్లాడి ఉంటారని వ్యాఖ్య
- వారధి కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అన్న పురందేశ్వరి

పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిం దనే రిపోర్ట్ ఆధారంగానే... ఆ విషయాన్ని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పి ఉంటారని

వివరాలు 2లో..

## ఏపీలో మద్యం షాపులు బంద్.. మందుబాబులకు తీవ్ర ఇబ్బందులు!



- మొన్నటితో ముగిసిన వైన్ షాప్స్ కాంట్రాక్టు ఉద్యోగుల కాలపరిమితి
- విధులకు హాజరు కాలేమన్న కాంట్రాక్టు ఉద్యోగులు
- ఈ నెల 12 నుంచి కొత్త మద్యం పాలసీ

పెన్ పవర్ డెస్క్:ఏపీలో మందుబాబులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైన్ షాపులు బంద్ కావడమే దీనికి కారణం. వైన్ షాపుల్లో పని చేసే కాంట్రాక్టు ఉద్యోగుల కాలపరిమితి

వివరాలు 2లో..

## ఇక చాలు.. ప్రజల కోసం చేయాల్సిన పనులు చూడండి



- కొత్త భక్తుడికి పంగనామాలెక్కువ!: ప్రకాశ్ రాజ్ మరో ట్వీట్
- ఇటీవల వెలుగులోకి వచ్చిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
- పవన్ ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు
- తాజాగా చేసిన ట్వీట్ తో మరోసారి ఆసక్తి రేకెత్తించిన వైనం

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:ఏపీలో తిరుమల లడ్డూ వివాదం రేపిన రాజకీయ దుమారం ఇప్పట్లో సద్దుమనిగేలా కనిపించ ట్లేదు... ఈ అంశంపై దాఖలైన పలు పిటీషన్లపై సోమవారం ( సెప్టెంబర్ 30, 2024 ) విచారణ జరిపిన సుప్రీంకోర్టు... దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. రాజకీయాల్లోనే కాకుండా సినీ ఇండస్ట్రీలో కూడా దుమారం రేపిన ఈ అంశంపై నటుడు ప్రకాష్ రాజ్

## ఏపీలో 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార పంపిణీ

- కందిపప్పు, పంచదార పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్న మంత్రి నాదెండ్ల
- కందిపప్పు కిలో రూ.67, పంచదార అర్ధ కిలో రూ.17 అని వెల్లడి
- నిత్యావసరాలు అందరికీ అందుబాటులో ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుదారులందరికీ ఈ రోజు నుంచి కందిపప్పు, పంచదార కూడా ఇస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కందిపప్పు, పంచదార పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇందులో భాగంగా కందిపప్పు కిలో, పంచదార అర్ధ కిలో అందిస్తామని

వివరాలు 2లో..

## అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమల కొండపైకి బయల్దేరిన పవన్ కల్యాణ్...

- అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసిన పవన్ కల్యాణ్
- పవన్ రాకతో అలిపిరి మెట్ల మార్గంలో పటిష్ట బందోబస్తు
- నేడు తిరుమలలో ప్రాయశ్చిత్త దీక్ష విరమించనున్న డిప్యూటీ సీఎం



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్ తిరుపతి చేరుకున్నారు. జనసేన శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఆయన రేపు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద పూజలు చేసి, కాలినడకన మెట్ల

వివరాలు 2లో..

## చంద్రబాబులాంటి వెన్నుపోటుదారులు దేవుడిని, మతాన్ని వాడుకుంటారు

- చంద్రబాబుపై మరోసారి విమర్శలు గుప్పించిన విజయసాయి
- హిందూమతాన్ని నమ్మడం, వాడుకోవడం రెండూ వేరువేరని వ్యాఖ్య
- నిజమైన హిందువు దేవుడిని, మతాన్ని నమ్ముతాడన్న విజయసాయి

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మరోసారి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. హిందూమతాన్ని నమ్మడం, వాడుకోవడం ఈ రెండూ వేరువేరని ఆయన పేర్కొన్నారు. నిజమైన హిందువు దేవుడిని, హిందూ మతాన్ని నమ్ముకుంటాడని... రాజకీయ అజ్ఞాని, చంద్రబాబులాంటి వెన్నుపోటుదారులు రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకునే వాళ్లు దేవుడుని, మతాన్ని వాడుకుంటారని విమర్శించారు. వైసీపీ పాలనలో తిరుమల లడ్డూలో కల్తీ

వివరాలు 2లో..



## మతంతో సంబంధం లేదు.. ఆ నిర్మాణాలు తొలగించాల్సిందే



- రోడ్లపై ఉన్న ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు
- ప్రజల భద్రతే ముఖ్యమని తేల్చిచెప్పిన అత్యున్నత న్యాయస్థానం
- బుల్డోజర్ జస్టిస్ పై దాఖలైన పిటిషన్ల విచారణలో కీలక వ్యాఖ్యలు
- భారతదేశంలో అన్ని మతాలకూ సమాన ప్రాధాన్యం ఉంటుందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ప్రజల భద్రతే ముఖ్యం తప్ప మత విశ్వాసాలు కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. భారతదేశం లౌకిక దేశమని గుర్తుచేస్తూ రోడ్లను ఆక్రమించిన ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు.. ఏ మతానికి చెందిన కట్టడాలైనా సరే తొలగించాల్సిందేనని తేల్చిచెప్పింది. ప్రజల భద్రత విషయంలో రాజీ ధోరణి ఎట్టి పరిస్థితుల్లోనూ కూడదని వివరించింది. ఈమేరకు బుల్డోజర్ జస్టిస్ కు వ్యతిరేకంగా దాఖలైన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పశ్చిమ ఆసియాలో యుద్ధమేఘాలు...

హిజ్ బొల్లా పై ఇజ్రాయిల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే సిరియాపై అమెరికా దాడులు మొదలు పెట్టింది. అమెరికా బలగాలు సిరియా పైన విరుచుకుపడుతున్నాయి. ఇప్పటివరకు తాము జరిపిన వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులు చనిపోయారని అమెరికా వెల్లడించింది. వీరంతా కూడా ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, ఆల్ ఖైదా అనుబంధ సంస్థలకు చెందిన వారిని వివరించింది. చనిపోయిన వారిలో ఇద్దరు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ఉగ్రవాద సంస్థకు చెందిన కీలక నాయకులు ఉన్నారని పేర్కొంది.. ఆల్ ఖైదా కు అనుబంధంగా ఉన్న హుర్రాస్ ఆల్ దీన్ గ్రూప్ కు చెందిన సీనియర్ ఉగ్రవాది.. మరో ఎనిమిది మందిని టార్గెట్ గా అమెరికా దాడులు చేసింది. వాయవ్య సిరియా ప్రాంతంలో వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో 37 మంది హతమయ్యారు. అందులో ఓ సీనియర్ ఉగ్రవాది అమెరికాకు వ్యతిరేకంగా? ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ కు చెందిన ఫైటర్లకు శిక్షణ ఇస్తున్నాడు. అయితే తమ నిఘా వర్గాల ద్వారా ఈ సమాచారం తెలియడంతో అమెరికా అప్రమత్తమయింది. వెంటనే దాడులకు రంగం సిద్ధం చేసింది. అత్యధిక ఆయుధ సామగ్రితో వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ శక్తి సామర్థ్యాలు పూర్తిగా దెబ్బతిన్నాయని అమెరికా వెల్లడించింది. " మా ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదు. మిత్రపక్షలకు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తే సహించేది లేదు. ప్రపంచ వ్యాప్తంగా శాంతికి విఘాతం కలిగించే పనులు చేస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుంది. ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ మాత్రమే కాదు.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఎవరికైనా ఇదే గతి పడుతుందని" అమెరికా హెచ్చరించింది. అయితే సిరియా నుంచి అమెరికా బలగాలు వెళ్లిపోయిన తర్వాత ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ భారీగా భూభాగాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఇటీవల మళ్ళీ కార్యకలాపాలు ప్రారంభించినట్టు అమెరికాకు సమాచారం అందింది. దీంతో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ విస్తరించకుండా ఉండడానికి అమెరికా దాడులు మొదలు పెట్టింది. ఏకంగా 37 మంది ఉగ్రవాదులను హతమార్చినట్టు ప్రకటించింది. అమెరికా దాడులు నేపథ్యంలో సిరియాలో దాదాపు 900 మంది భద్రతా సిబ్బందిని నియమించింది. అక్కడ వారు విస్తృతంగా తనిఖీలు మొదలుపెట్టారు. ఉగ్రవాదులను హతమార్చుకుంటూనే.. బంకర్లు, సెల్లార్లు, ఇతర నిర్మాణాలలో ఉగ్రవాదుల జాడ కోసం తనిఖీలు చేస్తున్నారు. మొత్తంగా అటు హిజ్ బొల్లా పై ఇజ్రాయిల్ దాడులు చేస్తుండడం.. ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ఉగ్రవాదులను ఏరి పారేయడానికి అమెరికా సిరియాపై దాడులు చేస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తత ఇజ్రాయిల్ దళాలు భీకర దాడులు చేస్తున్నాయి..హెజ్ బొల్లా ను కోలుకోకుండా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి.. ఇప్పటికే హెజ్ బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా ను హతమార్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిని హెజ్ బొల్లా అధికారికంగా ఇంతవరకూ ధృవీకరించలేదు. మరోవైపు ఇజ్రాయిల్ సైన్యం అంతకంతకు దూకుడు కొనసాగిస్తోంది. బాంబుదాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో హెజ్ బొల్లా కు పరోక్షంగా అండదండలు అందించిన ఇరాన్ ఒక్కసారిగా అప్రమత్తమైంది. ఇజ్రాయిల్ తో గత అనుభవాల నేపథ్యంలో ఇరాన్ తన సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ ని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి..అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ ఇజ్రాయిల్ ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. లెబ నాన్ రాజధాని బీ రూట్ లో హెజ్ బొల్లా ప్రధాన కార్యాలయం పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడులలో హెజ్ బొల్లా చీఫ్ నస్రల్లా చనిపోయినట్టు తెలుస్తోంది.. దీనిని ఇజ్రాయిల్ రక్షణ విభాగం ఇప్పటికే ధ్రువీకరించింది. హెజ్ బొల్లా చీఫ్ ఆ సమయంలో సమావేశం నిర్వహిస్తున్నట్టు ఇజ్రాయిల్ వర్గాలకు సమాచారం అందింది. దీంతో మరో మాటకు తావులేకుండా బాంబులతో దాడి చేసింది. బాంబుల దాడి వల్ల భవనం పూర్తిగా నేలమట్టం అయింది. " మేము అనుకున్న లక్ష్యం పూర్తయింది. భవనం పూర్తిగా నేలమట్టం అయింది. నస్రల్లా ఇకపై భయభ్రాంతులకు గురి చేయడు. ఉగ్రవాద కార్యకలాపాలు చేపట్టలేడు.. అతడు ఇక గతం తాలూకు జ్ఞాపకమే" అంటూ ఇజ్రాయిల్ వార్ రూమ్ ప్రకటించింది.."ఆపరేషన్ న్యూ ఆర్డర్" మిషన్ విజయవంతమైన ప్రకటించింది.నస్రల్లా కన్నుమూసిన నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా హెజ్ బొల్లా తన మిత్రపక్షలతో అంతర్గత సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది.. ఇజ్రాయిల్ వరుసగా దాడులు చేస్తున్న నేపథ ఖమేనీ అత్యవసరంగా తన నివాసంలో సుప్రీమ్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తో సమావేశమయ్యారు. ఆ తర్వాత ఆయన ఒక సందేశం విడుదల చేశారు.."హెజ్ బొల్లా కు అండగా ఉండాలి. దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలి.. ఈ ప్రాంతం భవిష్యత్తును దూకుడుగా ఉన్నవారు నిర్ణయిస్తారు.. అందులో హెజ్ బొల్లా మొదటి స్థానంలో ఉంటుందని" ఖమేనీ తన సందేశంలో పేర్కొన్నారు.. కాగా, ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో హెజ్ బొల్లా కు తీవ్ర నష్టం వాటిల్లుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి.. ఈ క్రమంలో ఇరాన్ నేరుగా ఇజ్రాయిల్ తో తలపడే అవకాశం కనిపిస్తోంది..లెబనాన్ కు తన దళాలను పంపిస్తోంది.."1981 మాదిరిగానే ఇజ్రాయిల్ దేశంతో నేరుగా పోరాడేందుకు తమ బలగాలను లెబ నాన్ కు పంపిస్తామని" ఇరాన్ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాతో వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో ఏ క్షణంలో ఏం జరుగుతుందోననే భయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# మతంతో సంబంధం లేదు.. ఆ నిర్మాణాలు తొలగించాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు మంగళవారం ఈ వ్యాఖ్యలు చేసింది.

**ఇదీ కేసు...**

ఏదైనా నేరానికి పాల్పడిన వ్యక్తుల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందనే ఆరోపణలు ఇటీవల పెరిగాయి. అత్యాచారం, హత్య కేసులలో నిందితుల ఇంటిపైకి బుల్డోజర్లను పంపిస్తోందని పలు రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు వినిపిస్తున్నాయి. యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. నేరం జరిగిన ఒకటి రెండు రోజుల్లో పలు కారణాలు చూపిస్తూ నిందితుల ఇళ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇది 'బుల్డోజర్ జస్టిస్' అంటూ సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతోంది. దీనిని కోర్టులు ఆక్షేపించాయి. ఒకవేళ నిందితుడు నేరానికి

పాల్పడినా సరే ఇంటిని కూల్చడం సరికాదని వ్యాఖ్యానించాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. బుల్డోజర్ జస్టిస్ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను మంగళవారం సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ విచారించారు.రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి ముందుగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ కట్టడాలని తేల్చాక నోటీసులు ఇచ్చి కూల్చివేస్తున్నట్లు వివరించారు. ఏదో ఒక ఘటననో, ఓ వర్గం వారి ఆరోపణలతోనో కూల్చివేతలు అక్రమమని భావించవద్దని కోరారు. దీనిపై స్పందించిన సుప్రీం బెంచ్... మనది లౌకిక దేశమని గుర్తుచేస్తూ మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యమని గతంలోనూ పలు తీర్పుల్లో స్పష్టం చేసినట్లు తెలిపింది. రోడ్లపై ఉన్న మతపరమైన కట్టడాలను తొలగింపును కోర్టు సమర్థించిందని గుర్తుచేసింది. నిందితుల ఇళ్ల కూల్చివేత విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఆక్రమణల తొలగింపు చట్టప్రకారమే జరగాలన్నదే ధర్మాసనం అభిప్రాయమని పేర్కొంది.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు శుభవార్త

- మొదటి పేజీ తరువాయి

ప్రారంభిస్తున్నామని... 5 నెలల్లో శారీరక సామర్థ్య పరీక్షలు పూర్తి చేస్తామని చెప్పారు. %ంశ్రీజూతీఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో పూర్తి వివరాలు ఉంటాయని వెల్లడించారు.

గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా కానిస్టేబుల్ నియామక ప్రక్రియ వాయిదా పడింది. గత వైసీపీ ప్రభుత్వం 2022లో 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ప్రిలిమ్స్ నిర్వహించి, ఫలితాలు సైతం వెల్లడించారు. 2023 జనవరిలో ప్రాథమిక రాత పరీక్ష నిర్వహించగా... 95,208 మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే ఆ తర్వాత నిర్వహించాల్సిన పీఎంటీ, పీఈటీ దశలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల బ్రేక్ పడింది.కానిస్టేబుల్ అభ్యర్థులకు ఇది గుడ్ న్యూస్: మంత్రి నారా లోకేశ్కాగా, కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ ప్రక్రియ మళ్లీ ప్రారంభిస్తామని హోంమంత్రి అనిత ప్రకటించడంపై ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. దీనిపై ఆయన ప్రకటన విడుదల చేశారు."అర్థాంతరంగా నిలిపివేసిన కానిస్టేబుల్ నియామక పరీక్ష ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తున్నామని ప్రకటించిన హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గారికి ధన్యవాదాలు. ప్రిలిమినరీ పరీక్ష తరువాత రిక్రూట్ మెంట్ రెండవ దశలో జరగాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు వేర్వేరు కారణాలతో వాయిదా పడటం వల్ల తాము పడుతున్న

ఇబ్బందులను %-%ప్రజాదర్బార్%-%కు వచ్చిన నిరుద్యోగులు నా దృష్టికి తీసుకొచ్చారు. వీరి వినతిని పరిశీలించాలని హోం మంత్రి గారికి పంపగా, వారు సానుకూలంగా స్పందించి రిక్రూట్ మెంట్ ప్రక్రియలో తరువాత దశలు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇది కానిస్టేబుల్ అర్హత పరీక్ష పాసైన నిరుద్యోగులకు చాలా సంతోషకరమైన సమాచారం" అని నారా లోకేశ్ ప్రకటించారు.

# ఏపీలో 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార పంపిణీ

- మొదటి పేజీ తరువాయి

తెలిపారు. కిలో కందిపప్పు ధర రూ.67, అర్ధ కిలో పంచదార రూ.17గా నిర్ణయించామని చెప్పారు. ఈ పంపిణీ ద్వారా 1,48,43,671 మంది రేషన్ కార్డుదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. నిత్యావసరాలు అందుబాటు ధరల్లో ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. "కూటమి ప్రభుత్వం పాలన మొదలైనప్పటి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజలకు నిత్యవసరాలు అందుబాటు ధరల్లో ఉంచేలా చూడాలని పౌర సరఫరాల శాఖకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో రెండుమార్లు బియ్యం, కందిపప్పు ధరలు తగ్గించేలా చూశాం. రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో కిలో కందిపప్పు దేశవాళీ రకం రూ.150కి, బియ్యం (స్టీమ్డ్ %-% బీపీటీ/సోనా మసూరి)

రూ.48, బియ్యం (పచ్చి %-% బీపీటీ/సోనా మసూరి) రూ.47కి విక్రయించేలా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. ఇటీవల సంభవించిన వరదల సమయంలో బాధితులకు బియ్యం 25 కేజీలు, నూనె 1 లీటరు, పంచదార 1 కేజీ, కందిపప్పు 1 కేజీ, ఉల్లిపాయలు 2 కేజీలు, ఆలుగడ్డ 2 కేజీలు అందించాం" అని వివరించారు.

# ఏపీలో మద్యం షాపులు బంద్.. మందుబాబులకు తీవ్ర ఇబ్బందులు!

- మొదటి పేజీ తరువాయి

మొన్నటితో ముగిసింది. అయినప్పటికీ మరో 10 రోజుల పాటు షాపులను తెరవాలని కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం కోరింది. అయితే, ప్రైవేట్ వైన్ షాపులు వస్తున్నాయని... దీంతో, 10 రోజుల తర్వాత తమ ఉద్యోగాలు ఉండవని కాంట్రాక్టు ఉద్యోగులు చెపుతున్నారు. ఈరోజు నుంచి విధుల్లోకి రాలేమని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా 3,240 వైన్ షాపులు మూతపడ్డాయి. వైన్ షాపులు బంద్ కావడంతో మందుబాబులకు బార్లకు వెళ్లడం మినహా మరో దారిలేకుండా పోయింది. బార్లలో ధరలను భరించలేని వారు... మందు లేక పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది!మరోవైపు, ఈ నెల 12 నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వైన్ షాపులు ఏర్పాటు కానున్నాయి. ఈ రోజు ఉదయం 11 గంటల నుంచి వైన్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయింది. దరఖాస్తులను

ఆన్ లైన్, ఆఫ్ లైన్ రెండు విధానాల్లో స్వీకరిస్తున్నారు. ఈ నెల 11న మొత్తం 3,396 వైన్ షాపులకు లాటరీ తీస్తారు. టెండర్ దరఖాస్తు రుసుము రూ. 2 లక్షలు కాగా... వైన్ షాపులు దక్కించుకున్న వారు లైసెన్స్ ఫీజుల కింద రూ. 50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల కాలపరిమితితో వైన్ షాపులను ప్రభుత్వం మంజూరు చేస్తోంది.

# తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో కేఏ పాల్ పిటిషన్



కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తిరుమల లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. కేవలం 744 మంది క్యాథలిక్స్ ఉండే వాటికన్ సిటీ ప్రత్యేక దేశంగా ఉందని... కోట్లాది మంది భక్తులు వచ్చే తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తప్పేముందని ప్రశ్నించారు.

100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల లడ్డూ వివాదాన్ని సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని పాల్ విమర్శించారు. లడ్డూ నాణ్యతపై జూలై నెలలో ల్యాబ్ రిపోర్ట్ వస్తే... దాని గురించి సెప్టెంబర్ లో మాట్లాడటమేమిటని ప్రశ్నించారు.

లడ్డూ వ్యవహారంపై సుప్రంకోర్టులో జరుగుతున్న విచారణలో మధ్యంతర ఉత్తర్వులను కోరుతూ పిటిషన్ వేశానని కేఏ పాల్ తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ వంటి నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. వీరు లడ్డూ గురించి మాట్లాడకుండా ఆదేశాలు జారీ చేయాలని తన పిటిషన్ లో కోరానని వెల్లడించారు. లడ్డూలో కల్తీ జరగకుండానే జరిగిందని చెబుతున్నారని... భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.

## సుప్రీంకోర్టు ఎఫెక్ట్ తో సిట్ కు బ్రేక్..

పెన్ పవర్ డెస్క్: ఏపీలో తిరుమల లడ్డూ వివాదం రేపిన రాజకీయ దుమారం పీక్స్ కి చేరింది. ఈ వివాదంపై దాఖలైన పలు పిటీషన్లపై సోమవారం ( సెప్టెంబర్ 30, 2024 ) విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల లడ్డూ వివాదంపై ఏర్పాటు చేసిన సిట్ కు తాత్కాలికంగా బ్రేక్ వేస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ సర్కార్. అక్టోబర్ 3వ తేదీ వరకు సిట్ విచారణ అవుతున్నట్లు ప్రకటించింది ప్రభుత్వం.సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న క్రమంలో సిట్ దర్యాప్తును అవుతున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో కేసు తీవ్రత వల్లే సిట్ వేశామని, గురువారం ( అక్టోబర్ 3,2024 ) సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి దర్యాప్తు ఉంటుందని తెలిపారు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు.కాగా.. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు సీఎం చంద్రబాబును ఇరకాటంలో పడేశాయి. తిరుమల లడ్డూ తయారీ కోసం కల్తీ నెయ్యి వాడినట్లు ఎక్కడా ఆధారాలు లేవని...కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలని పేర్కొంది. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. ఈ అంశంపై తదుపరి విచారణను గురువారానికి ( అక్టోబర్ 3, 2024 ) వాయిదా వేసిన ధర్మాసనం ఏ తీర్పు వెల్లడిస్తుందా అన్నది ఆసక్తిగా మారింది.

## చంద్రబాబులాంటి వెన్నుపోటుదారులు దేవుడిని, మతాన్ని వాడుకుంటారు

- మొదటి పేజీ తరువాయి

జరిగిందని, లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ఏపీ ప్రభుత్వం, హిందూ సంఘాలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశం దేశ వ్యాప్తంగా దుమారం రేపింది. సుప్రీంకోర్టులో కూడా ఈ అంశంపై విచారణ జరిగింది. లడ్డూ నాణ్యతపై సెకండ్ ఒపీనియన్ తీసుకోకుండా మీడియాతో సీఎం మాట్లాడారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుపై విజయసాయి విమర్శలు గుప్పించారు.

## ఇక చాలు.. ప్రజల కోసం చేయాల్సిన పనులు చూడండి

- మొదటి పేజీ తరువాయి

మరోసారి స్పందించారు. తాజాగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన ప్రకాష్ రాజ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు పరోక్షంగా చురకలంటించారు.కొత్త భక్తుడికి పంగనామాలెక్కువ కదా.. ఇక చాలు, ప్రజల కోసం చెయ్యవలసిన పనులు చూడండి అంటూ ప్రకాష్ రాజ్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాగా.. తిరుమల లడ్డూ వివాదంపై దాఖలైన పిటీషన్లపై తదుపరి విచారణను గురువారానికి ( అక్టోబర్ 3, 2024 ) వాయిదా వేసిన సుప్రీంకోర్టు.. ఈ అంశంపై వెళ్ళడించే తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమల కొండపైకి బయల్దేరిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజీ తరువాయి

మార్గంలో తిరుమల బయల్దేరారు. పవన్ వెంట ఆయన మిత్రుడు , ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కూడా ఉన్నారు. పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో, అలిపిరి మెట్ల మార్గంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటీవల తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం తెరపైకి వచ్చిన నేపథ్యంలో, పవన్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఆయన రేపు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని, తన ప్రాయశ్చిత్త దీక్షను విరమించనున్నారు. ఇక ఎల్లుండి సాయంత్రం తిరుపతిలో పవన్ కల్యాణ్ వారాహి సభను నిర్వహించనున్నారు.

## రిపోర్ట్ ఆధారంగానే చంద్రబాబు మాట్లాడి ఉంటారు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అధికారులతో సమీక్ష చేసి, నిర్ధారించుకున్న తర్వాతే ఆయన మాట్లాడి ఉంటారని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనేది కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని అన్నారు. మీరు ఎందుకు అలా మాట్లాడారు? అని ముఖ్యమంత్రిని అడిగే హక్కు కోర్టులకు ఉందా అనే విషయంపై అందరూ ఆలోచన చేయాలని చెప్పారు. విజయవాడలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పురందేశ్వరి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలను ఇస్తున్నారని పురందేశ్వరి చెప్పారు. భూ సమస్యలపై ఎక్కువ వినతి పత్రాలు వస్తున్నాయని... వాటిని జిల్లా కలెక్టర్లకు పంపిస్తున్నామని తెలిపారు. వారధి అనే కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుందని చెప్పారు.

# గౌరవంగా జీవించాలన్నదే
# కూటమి లక్ష్యం





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 1**

సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంగా జీవించాలన్న లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇంతకుముందు 3 వేల రూపాయలు ఉన్న పెన్షన్ ని 4 వేలకు పెంచి ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.మంగళవారం ఉదయం కొండపి నియోజక వర్గం, టంగుటూరు మండలంలోని సురారెడ్డిపాలెం, వల్లూరు పంచాయతీ పరిధిలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మంత్రివర్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా. శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఇంతకుముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్ ని 4వేల రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7వేల రూపాయలు పెన్షన్ జులై నెలలో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. 1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచి, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడునెలల పెంచిన పెన్షన్ అరియర్స్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై,1వ తేదీనే అందించామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక పెన్షన్ మొత్తాన్ని ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ నెల అర్హత వున్న లబ్దిదారులకు కొత్త పెన్షన్స్ మంజురుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్స్ కు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుచున్నదన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఎస్.సి.., ఎస్.టి విద్యార్ధులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మందికి వసతి భవనాల్లో వసతి కల్పించి ఉచిత శిక్షణా కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు మంత్రి వివరించారు. దీపావళి పండుగకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన లబ్దిదారులకు ఉచిత గ్యాస్ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే ఇచ్చిన హామీలను ఈ ఆర్ధిక సంవత్సరంలో నెరవేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 88 వేల 144 మందికి ఈ రోజు 122 కోట్ల 64 లక్షల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండపి నియోజక వర్గంలో 42,948 మందికి 18.09 కోట్ల రూపాయలు, టంగుటూరు మండలంలో 9,421 మందికి 3.96 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సూరారెడ్డిపాలెం పంచాయతీలో 426 మందికి 17.42 లక్షలు, వల్లూరు పంచాయతీ పరిధిలో 322 మందికి 13.90 లక్షలు రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమం లో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక, ఎంపిడిఓ రత్నజ్యోతి, సూరారెడ్డిపాలెం సర్పంచ్ నర్రా శైలుషా సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

## ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను
# త్వరగా పూర్తి చేయాలి







**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 1**

భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని,జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి శ్రీ అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ ఆర్.పి. సిసోడియా తో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు ఆదేశాలు జారిచేశారు. భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అర్జీల రీ ఓపెన్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫెరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ,జిల్లాలో జరుగుచున్న భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సంధర్భంగా కలెక్టర్ ఫ్రీ హోల్డింగ్ కు సంబంధించి జిల్లాలోని పరిస్థితిని పురోగతిని వివరించారు. పరిశీలన కోసం మండలాల వారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారుఈ వీడియో కాన్ఫెరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి శ్రీమతి పుష్పలత,జిల్లా రిజిస్ట్రార్ శ్రీ బాలంజనేయులు,కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు భారం కాదు వారు అనుభవాలు ఘనులు


మంత్రి శ్రీ బాల వీరాంజనేయ స్వామి









**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 1**

వృద్ధులు మనకు భారం కాదని, వారు అనుభవాల గనులు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటరీల శాఖ మంత్రి శ్రీ డోలా. శ్రీ బాల వీరాంజనేయులు అన్నారు. సమాజ అభివృద్ధిలో వారి అనుభవాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందని చెప్పారు. 34వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, ఏ.ఎస్.పి. కె. నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వృద్ధులకు సంక్షేమంతో పాటు సమాజాభివృద్ధిలో వారి సూచనలు తీసుకోవడానికి గ్రామస్థాయిలో సీనియర్ సిటిజన్స్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే వృద్ధులకు ప్రతినెలా 4 వేల రూపాయల సామాజిక పెన్షన్ ఇస్తున్నామన్నారు. సామాజిక భద్రతలో భాగంగానే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఓ.పి. నమోదు సమయంలో వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లతో పాటు వార్డులను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ సంరక్షణ విషయంలో ఎదురయ్యే ఇబ్బందుల గురించి వృద్ధులు ఫిర్యాదు చేయటానికి టోల్ ఫ్రీ నెంబర్ 14567 పునరుద్ధరిస్తామని మంత్రి ప్రకటించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఫిజియోతెరపి సేవలు సక్రమంగా వృద్ధులకు అందేలా చూస్తామని, మండల స్థాయిలోని ఫిజియోథెరపిస్టులను కూడా సమర్థంగా వినియోగించుకునేలా వయోవృద్ధుల సంక్షేమ శాఖకు అనుసంధానం చేస్తామని చెప్పారు. 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆరోగ్య భద్రత కల్పించేలా ప్రధానమంత్రి వయో వందనం పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిందన్నారు. వృద్ధులకు అవసరమైన వినికిడి పరికరాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, కళ్లద్దాలను ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు. వృద్ధులను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని, వారి హక్కులను కాపాడుతుందని, సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల అనుభవాన్ని, వారి ఆలోచన పరిపక్వతను తగిన రీతిలో యువతలోని శక్తి, ఉత్సాహంతో మిళితం చేయడం ద్వారా సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందేలా చూస్తామని చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రం రూపకల్పనకు చేస్తున్న సర్వేలో వృద్ధులు కూడా పాల్గొని తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్ల హక్కులకు భంగం కలగకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. ' బంగారు బాల్యం' తరహాలోనే వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులకు అవసరమైన ఆర్థిక సుస్థిరత, ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జీవన ప్రమాణాలకు అనుగుణంగా ఆయుష్కాలం కూడా పెరుగుతున్నందున ప్రభుత్వ విధానాల రూపకల్పనలో సీనియర్ సిటిజనులకు కూడా సముచిత ప్రాధాన్యాన్ని ప్రభుత్వం ఇస్తుందన్నారు.

ఏ.ఎస్.పి మాట్లాడుతూ మన అభివృద్ధికి పునాదులు మన పెద్దలేనని, వారిని గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మానవ సంబంధాల విలువ గురించి మన బిడ్డలకు కూడా ప్రతి ఒక్కరమూ తెలియజేయాల్సి ఉంటుందన్నారు.

విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ .బి.రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఏ.కుమార్ రాజా, ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంసరాల నారాయణమూర్తి, ఎల్డర్స్ క్లబ్ అధ్యక్షులు మాగులూరి నాగేశ్వరరావు, డాక్టర్ సి.హెచ్. చలమయ్య, సీనియర్ సిటిజన్స్ నేపల్లి నాగేశ్వరరావు, జె.వెంకటేశ్వర్లు, పరమేశ్వర్ రెడ్డి, దామచర్ల సక్కుబాయి డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్ యామిని, తదితరులు వృద్ధుల సంరక్షణ ఆవశ్యకత, వారి సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై మాట్లాడారు. జిల్లా కేంద్రాలలో ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మించాలని, జిల్లా స్థాయిలో కన్సల్టేటివ్ కమిటీలను పునరుద్ధరించాలని వృద్ధులు కోరారు. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన సీనియర్ సిటిజన్స్ ను ఈ సందర్భంగా సన్మానించారు. పెన్షన్లు పొందుతున్న వృద్ధులకు ఈ కార్యక్రమంలో వాటిని మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అర్హులైన వృద్ధులకు వినికిడి పరికరాలను కూడా పంపిణీ చేశారు. సమాజాభివృద్ధిలో వృద్ధుల పాత్ర, వయోవృద్ధులు- యువత మధ్య బంధం అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. వృద్ధుల పట్ల ప్రేమ చూపుతూ వారి సంరక్షణకు బాధ్యత వహిస్తామంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దివ్యాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు శ్రీమతి.జి. అర్చన, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇళ్లకే
# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 1**

లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉదయాన్నే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని కర్లపాలెం పంచాయతీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ స్పష్టం చేశారు. మంగళవారం కర్లపాలెం పంచాయతీలో కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు తో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లను ఇళ్ల వద్దకే వెళ్లి అందించడం ద్వారా పెన్షన్ దారులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మా చేతుల మీదుగా ఆ పెన్షన్ అందించటం మాకు చాలా ఆనందాన్నిస్తుందని, అంతటి అవకాశాన్ని ఇచ్చిన మా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.

# పేదలకు సాయం చేయటమే నిజాం నైజం

**అనారోగ్యం తో ఉన్న వారికి నిత్యావసర సరుకులు అందజేత**



**పెన్ పవర స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1**

వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాలు తూచాటప్పకుండా పాటిస్తున్న నిజాం. ఇటీవల నది ముళ్ళయాపాలెం తెలుగుదేశం పార్టీ అభిమాని, కార్యకర్త అనారోగ్యానికి గురిఅయ్యారు.నిత్యం కాయ కష్టం చేసుకొని జీవించే అతను పనికి వెల్లకపోవటం తో కుటుంబం గడవటమే కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న ఛందోలు తెలుగుదేశం పార్టీ నాయకులు నిజాం తమ పార్టీ నాయకులు, ఉమ్మడి పార్టీ నాయకులని కలువుకొని వర్మ ఆదేశాలతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల కు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుంది అని నిజాం నిరూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ గురువు వేగేసిన నరేంద్ర వర్మ అడుగుజాడల్లో నడవటమే తన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పేదవాడికి సాయం చేయాలి అనే ఉద్దేశ్యం తన రాజకీయ గురువు నుండి నేర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్, ఆరిఫ్, మస్తాన్ బేగ్, దరియ, దాదా, రహీం, జునైడ్, అమీరా, రెహన, సాగర్, జానీ, చిన్నా పాల్గొన్నారు.

# పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 1**

పొదిలిలో మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చురుగ్గా జరిగింది ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది తమకు కేటాయించిన వార్డుల్లో తెల్లవారుజాము నుండే పర్యటిస్తూ పెన్షన్ దార్ల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు అదేవిధంగా పెన్షన్ దారులకు పెన్షన్స్ సజావుగా అందే విధంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తమ సహాయ సహకారాలు అందించారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను తమ ఇండ్ల వద్దకే వచ్చి అందించిన సచివాలయ సిబ్బంది, వారికి సహాయ సహకారాలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు పెన్షన్ల లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన శోభతో సూర్య లంక మెరైన్ స్టేషన్







పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 1:

బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు సూర్య లంక మెరైన్ పోలీసు స్టేషన్ లో కొత్తగా భాధ్యతలు చేపట్టిన సీఐ లక్ష్మా రెడ్డి స్టేషన్ పరిసరాల రూపురేకులు మార్చుచున్నారు. బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు నియోజకవర్గంలోని కర్లపాలెం పిట్టలవానిపాలెం బాపట్ల బాపట్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు సూర్యలంక తీరంలోని స్టేషన్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల బదిలీపై వచ్చిన సూర్య లంక మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి నీ పిలిపించి స్టేషన్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. దీంతో మెరైన్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు పర్యావరణాన్ని రక్షించేందుకు మొక్కలు నాటి పెంచాలని, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, త్రాగు బోతులను సముద్రం లోనికి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆదేశించారు తక్షణమే స్పందించిన సిఐ లక్ష్మారెడ్డి తమ సిబ్బందితో కలిసి స్టేషన్ లోని పరిసరాలను పరిశుభ్రం చేయించడంతోపాటు చిన్న చిన్న మరమత్తు పనులను చేయించు చున్నారు. అంతేకాక స్టేషన్ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కావూరి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలతో భవిష్యత్తులో ఫలసాయాన్ని అందించే కొబ్బరి, జామ, నేరేడు వివిధ మొక్కలు నాటి మెరైన్ స్టేషన్ రూపురేఖలను మార్చారు. స్టేషన్ సమీపంలో గొంతులు ఏర్పడడంతో బుసక మట్టిని ఏర్పాటుచేసి నేలను చదును చేయించారు. ఇప్పటివరకు అడవిని తలపించిన మెరైన్ స్టేషన్ ప్రాంతం ఒక్కసారిగా పర్యాటకానికి నిదర్శనంగా మారడంతో పర్యాటకులు సైతం శభాష్ అంటున్నారు.

# పట్టుబడిన రేషన్ బియ్యం వేలంపాట వేయబడును

***తహశీల్దార్ వి .కిరణ్ -వేలంపాటలో అర్హత గలవారు పాల్గొనాలి -3న రెవెన్యూ కార్యాలయం నందు***

**పెన్ పవర్, కంభం అక్టోబర్ 1**

కంభం రెవిన్యూ కార్యాలయం నందు పట్టుబడిన రేషన్ బియ్యం వేలం పాటవేయుటకు నిర్ణయించడం జరిగిందని కంభం తహసిల్దార్ వి కిరణ్ తెలిపారు. ఈనెల 3తేదీన ఉదయం 10 గంటలకు రెవెన్యూ కార్యాలయం నందు బహిరంగ వేలం వేటకు నిర్ణయించడం జరిగిందన్నారు .ఇటీవల కంభం పరిసర గ్రామాల్లో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రెవెన్యూ అధికారులు తనికీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది .బఫర్ గోడౌన్ త్రిపురాంతకం ఎమ్మెల్యేస్ పాయింట్ కంభం నందు సుమారు 5,150 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకొనడం జరిగిందన్నారు . వేలం నందు ఆసక్తి గలవారు పాల్గొనవచ్చు అన్నారు. వేలంలో పాల్గొనేవారు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వారి వద్ద నుండి లైసెన్స్ పొంది ఉండాలన్నారు .వేలంలో పాల్గొనేవారు వ్యాపారం చేయుచున్నవారు ఉండాలన్నారు .బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడిన వారికి అర్హత పొందిన వారికి స్వాధీనం చేయబడును అన్నారు. వేలం పాటలో పాల్గొనే



వారికి 24 గంటల్లోపు రేషన్ బియ్యం పరిశీలించేందుకు అవకాశం ఉంది అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల ప్రకారము వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని బాహిరంగ వేలం తుది నిర్ణయం వేలం జరిపించు అధికారికి అన్ని హక్కులున్నాయన్నారు. కావున ఈ అవకాశం వేలంపాటలో పాల్గొనదల్చిన వారు సంప్రదిస్తే మరిన్ని వివరాలు తెలియ పరుస్తామని తెలిపారు.

# అదుపుతప్పి మోటార్ బైక్ బోల్తా

**మోటార్ బైక్ నడుపుతున్న మల్లికార్జున్ అనే యువకునికి గాయాలు.**

**108 వాహనంలో క్షతగాత్రునికి ప్రథమ చికిత్స చేసి గిద్దలూరు ఆసుపత్రికి తరలించిన ఈఎంటి గురువయ్య, పైలెట్ రసూల్.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 1**

కొమరోలు మండలం తాటిచెర్ల సమీపంలో సోమవారం రాత్రి వేగంగా వెళుతున్న మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తా పడింది .ఆ సంఘటనలో మోటార్ బైక్ నడుపుతున్న వై మల్లికార్జున్ అనే యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. కత్తుల వానిపల్లి కు చెందిన వై మల్లికార్జున్ తన మోటార్ బైక్ పై తాటిచెర్ల మోటు వైపు నుంచి కత్తులవాని పల్లెకు వస్తుండగా మార్గమధ్యంలో మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సంఘటనలో మోటర్ బైక్ నడుపుతున్న మల్లికార్జున కు తీవ్రగాయాలయ్యాయి .సమాచారం అందుకున్న 108 వాహనకు ఈఎంటి గురువయ్య ,పైలెట్ రసూల్ సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మల్లికార్జున్ కు ప్రథమ చికిత్స చేసి 108 వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించారు.

## రేపటినుండి శ్రీహేమ విఠ లేశ్వర స్వామి వారి దేవస్థానంలో 27వ శరన్నవరాత్ర మహోత్సవం

**భట్టిప్రోలు,పెన్ పవర్ అక్టోబర్ 1**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సహిత శ్రీ హేమ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల మూడవ తేదీ నుండి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సమాజ వ్యవస్థాపకులు అల్లం వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తమి,అష్టమి,నవమి,దశమి రోజులలో సరస్వతీ పూజ,తొమ్మిది మంది బాలలకు కుమారీ పూజ,తొమ్మిదిమంది మహిళలకు సువాసినీ పూజ,శమీపూజ వరుసగా జరుగుతాయన్నారు. తనతోపాటు కె.వి. రామారావు మరియ తూనుగుంట్ల ఝాన్సీ రాణి ల పర్యవేక్షణలో బాలాత్రిపుర సుందరీ మహిళా సమాజం వారు,గాయత్రీ పరివార్ వారు సంయుక్తంగా ఈకార్యక్రమ నిర్వహణ చేస్తున్నారని. ఎంత కష్టపడి పనిచేస్తున్నా తగిన ఫలితం దొరక్కపోతే,తలపెట్టిన పనులు పూర్తి అవకుండా ఇబ్బంది పెడుతున్నా,ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా,తరచు అనారోగ్యం బారిన పడుతున్నా,ఈ నవరాత్రులలో దేవిని పూజించడంవల్ల ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,దుఃఖాలు తొలుగుతాయని,సంపద,శ్రేయస్సు ఒనగూ డతాయని ప్రజలు విశ్వశిస్తారని వెంకటేశ్వరావు పేర్కొన్నారు.



# రాష్టస్థాయి కరాటే పోటీలకు పొదిలి విద్యార్థుల ఎంపిక



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 1**

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు పొదిలికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు పొదిలి పట్టణంలోని మాస్టర్ కటారి రాజు వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అండర్ 17 బాలికల విభాగంలో షేక్ సుమయ ఫాతిమా, అండర్ 14 బాలికల విభాగంలో షేక్ షాజియా, పి శ్రీ వాత్సల్య లు తమ ప్రతిభను చాటి ఎంపికయ్యారు రాష్ట్రస్థాయి టైక్వాండో కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మాస్టర్ కటారి రాజు, ఇన్స్ట్రక్టర్ విజయ్ తో పాటు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# న్యాయవాద చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ

**పొదిలిలో న్యాయవాదుల విధుల బహిష్కరణ**



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 1**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తలపెట్టిన న్యాయవాదుల చట్టం సవరణ బిల్లులకు వ్యతిరేకంగా మంగళవారం నాడు పొదిలిలోని న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని తమ విధులను బహిష్క రించి, నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వి రమణ కిషోర్, కార్యదర్శి షేక్ షబ్బీర్, ఉపాధ్యక్షులు సుజాత, సంయుక్త కార్యదర్శి జి పెద్దయ్య, న్యాయవాదులు రామ్మోహనరావు, బి వెంకటేశ్వర్లు, గంగవరపు శ్రీనివాసులు, యశ్వంత్ జిలాని, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఒనీ కలిసిన ఎంపీటీసీ



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 1**

పుల్లల చెరువు మండల నూతన ఎంపిడిఒ వసంత నాయక్ నీ నాయుడుపాలెం ఎంపీటీసీ పెద్దింటి వెంగయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వెంగయ్య మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమం పథకాలు, మండల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సత్వరమే అందేలా చూడాలని ఎంపీటీసీ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడిపాటి టైటాన్,విరదాసు నాసర్ బాబు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థుల రక్తదానం

**కావలి : పెన్ పవర్ న్యూస్ అక్టోబర్ 1**

జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల యన్ యస్ యస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సాయితేజ 15 వ సారి రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, జాతీయ రక్తదాన దినోత్సవాలను అక్టోబర్ నెల మొత్తం నిర్వహిస్తామని అన్నారు. అక్టోబర్ 3వ తేదీ జిల్లా స్థాయిలో అత్యధికముగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లను సత్కరించే కార్యక్రమం నెల్లూరులో జరుగుతుందని, తదుపరి పట్టణ మండల స్థాయిలలో మోటివేటర్ల అభినందన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రతీ విద్యాసంస్థలో రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన కల్పించడం ద్వారా రక్తకొరతను నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళిక ప్రకారం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తామని పేర్కొన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ జానకిరామ్ అభినందనలు తెలిపారు.



# స్వర్ణాంధ్ర - 2047 సాధన కోసం సమిష్టి భాగస్వామ్యం ఎంతో అవసరం

## ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 1:**

స్వర్ణాంధ్ర - 2047 సాధన కోసం ప్రతి పౌరుడు శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం యూనివర్శిటీ పరిధిలో ఉన్న అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు అన్నారు. స్థానిక ఏ.కే.యూ.సమావేశపు హాలు నందు జరిగిన స్వర్ణాంధ్ర - 2047 అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఏ.కే.యూ.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 సంవత్సరం నాటికి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని, ఆ సమయానికల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర - 2047 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి, నిర్దేశించు కున్న లక్ష్య సాధన కోసం 12 సూత్రాలను ప్రతిపాదించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ 12 అంశాలను తప్పకుండా పాటించి ఆడ, మగ, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా పని చేసినట్లయితే భారతావనిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థితి గతులను పూర్తిగా మార్చివేయ వచ్చునని విద్యార్థులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా విద్యాభివృద్ధిలో మార్పులు,ఇచ్ఛాపురం నుంచి తడ వరకు గల 972 కిలో మీటర్ల తూర్పు తీర ప్రాంతాన్ని లాజిస్టిక్ హబ్ గా మార్చడం, పారిశ్రామిక వాడల అభివృద్ధిలో భాగంగా అందుకు అవసరమైన వనరులను అభివృద్ధి పరచడం, వ్యవసాయ రంగాన్ని అత్యున్నత స్థాయిలో అభివృద్ధి పరచే కార్యక్రమంలో భాగంగా అనుభవజ్ఞులైన వారి నుంచి విలువైన సలహాలను పొందడం వంటి విషయాలపై ప్రతి ఒక్కరూ అవగాహనను కలిగి ఉండటంతో పాటుగా సమిష్టి బాధ్యతతో కృషి చేయాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది. ఏ.కే.యూ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలా మణి మాట్లాడుతూ భావి తరాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అభివృద్ధి పరుచుకునేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నగరీకరణ తోపాటుగా గ్రామీణ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాల్సి ఉందని, ఆరోగ్య వంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు కాలుష్య నివారణ చర్యలను చేపట్టాలని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, ఆరోగ్యంగా,ఆహ్లాద కరమైన వాతావరణంలో జీవించేందుకు పరిస్థితులను మెరుగు పరుచు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరొక వక్త, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ స్టూడెంట్ అఫైర్స్ విభాగం డీన్ డాక్టర్ అంచుల. భారతీ దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో పాటుగా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సి ఉందని, మారుచున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సమాజాభివృద్ధికి వ్యకుల ఆలోచనా ధోరణిలో కూడా మార్పులు అవసరం అన్నారు. అంతే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం లాగా ఉన్న తూర్పు తీర ప్రాంతాన్ని పర్యాటక రంగంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా దేశ,విదేశాల నుంచి పర్యాటకులను విశేషంగా ఆకట్టు కోవచ్చునని ఇందుకోసం ప్రభుత్వ యంత్రాంగం కూడా ప్రజానీకానికి పూర్తి స్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉందని భారతీ దేవి పేర్కొన్నారు. ప్రజలు చేయాల్సిందల్లా సమిష్టి బాధ్యతతో ముందుకెళ్లడం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర - 2047ను విజయవంతంగా నిర్వహించ వచ్చునని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది తోబాటు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 1**

రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్ల దారులకు అక్టోబర్ నెలలో అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తో కలసి పాల్గొన్నారు. మంగళవారం ఒంగోలు నగరంలోని 15వ డివిజన్లోని రాంనగర్, అన్నవరప్పాడులో అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్ సొమ్ము అందజేసారు. కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ గోపి, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటినుండి టెట్ పరీక్షలు



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 1**

ఈ నెల 3 నుండి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలో 4 కేంద్రాల్లో రెండు పూటలా ఉదయం 9.30 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 .30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని, ఆన్లైన్ లో పరీక్ష జరుగుతుందని , 11,566 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో టెట్ పరీక్ష ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించి జాయింట్ కలెక్టర్ పలు సూచనలను జారీ చేసారు. ప్రతి కేంద్రాల వద్దా బందోబస్తు, 144 సెక్షన్ విధించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆన్లైన్ పరీక్ష అయినందున నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఆర్.టి.సి బస్సు లను కేంద్రాలకు, బస్టాండ్ కు నడపాలని, ముఖ్యంగా పండగ దినాల్లో, ఉత్సవాల్లో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలనీ మెడికల్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ను డి.ఈ.ఓ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ సుభద్ర, డిప్యూటీ డిఈవో శ్రీ సుబ్బారావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ సంరక్షణలో కంగారు మదర్ కేర్ యూనిట్ కీలక పాత్ర




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 1**

తల్లీబిడ్డ సంరక్షణ లో ఎన్.ఎం.సి.యు మరియు కే. ఎం.సీ. ( కంగారు మదర్ కేర్ ) యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. దీనికోసం కనిగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పైలట్ ప్రాజెక్టు గా తీసుకున్నామని, రాష్ట్రానికే ఇది ఒక మోడల్ గా నిలుస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్.ఎం.సీ.యు. మరియు కే.ఎం.సీ. కి సంబంధించిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)లో ప్రారంభించారు. మంచి సౌకర్యాలతో కూడిన వైద్యం తల్లీబిడ్డకు అందించాలన్న లక్ష్యంతో కనిగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. వసతులతో పాటు మంచి నైపుణ్యం, నిబద్దత కలిగిన సిబ్బంది వల్ల మాత్రమే లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. రెగ్యులర్ శిక్షణా కార్యక్రమాలు, శాస్త్రీయ పద్ధతుల ద్వారా సేవలు అందించాలని సూచించారు. ఇందులో స్టాఫ్ నర్స్ ల పాత్ర అధికంగా వుంటుంది కాబట్టి వారి సామర్థ్యం పెంపు కోసం ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. రిసోర్స్ పర్సనులు ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ జరుగుతున్న తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి.జి. హెచ్. సూపరింటెండెంట్ డా. దుర్గా దేవి, చిన్న పిల్లల వైద్య విభాగాధిపతి డా.ఎలిజి బెత్, ఇతర నిపుణులు పాల్గొన్నారు.


**కే.ఎం.సీ. అంటే..?**

తన బిడ్డకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా సహజ సిద్ధమైన పౌచ్ (సంచి)లో దాచి ప్రాణాలు కాపాడే జీవి... కంగారు. ఇదే విధానాన్ని అమలు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచనతోనే ' కంగారు ' మోడల్ ను అమలు చేస్తారు. అప్పటివరకు కడుపులో ఉండి ఈ లోకంలోకి వచ్చిన బిడ్డకీ, తల్లికీ ఇప్పుడు కూడా పరస్పరం శారీరక సంబంధం ఉండేలాగా బిడ్డను తన ఛాతి పైన సాధ్యమైనంత ఎక్కువ సమయం పడుకోపెట్టుకోవడం ద్వారా వెచ్చదనాన్ని, ప్రేమను తల్లి పంచడం, సరైన విధానంలో పాలు పట్టడం, పోషణ, శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించడమే ఈ విధానం లక్ష్యం. ప్రసవ సమయంలో తల్లిలో వచ్చే హార్మోన్ల మార్పులను తిరిగి యధాస్థితికి తీసుకు రావడం పైనా వైద్యులు దృష్టి పెడతారు.

# వరద బాధితులకు విరాళం కందుకూరు

**పెన్ పవర్, అక్టోబర్ 1**

కందుకూరు నియోజకవర్గ అపస్మా అధ్యక్షులు గొర్రెపాటి రామారావు, కార్యదర్శి సాయిబాబు , శ్రీనివాసులు మంగళవారం నెల్లూరు అపస్మా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ , జిల్లా ట్రెజరర్ కృష్ణారావు కి విద్యార్థులచే వసూలు చేయబడిన విజయవాడ వరద బాధితుల సహాయార్థం వసూలు చేసిన మొత్తం 1,23,000 రూపాయలు నెల్లూరులో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులలో సేవాభావాన్ని కలిగించడం వారికి దేశమంతా మనదే అనే భావన ఎక్కడ ఆపద జరిగిన మనమందరం ఒకటే అని మానవత్వాన్ని నిరూపించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.



# రాళ్లపాడు చెరువులో చేపలు పట్టేందుకు వారికి అధికారం ఎవరిచ్చారు..?

### :మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

### :రాళ్లపాడు ప్రాజెక్టు ను అధికారులు పట్టించుకోకపోతే సీఎం దగ్గరికి పోతాం









**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 1**

రాళ్లపాడు ప్రాజెక్టు సంబంధించి చెరువులో చాపలు పట్టేందుకు అధికారికంగా అధికారులు అనుమతులు ఇవ్వనప్పుడు రాలపాడు చెరువులో చేపలు పట్టేందుకు వారు ఎలాంటి హక్కు ఉందని మాజీ ఎమ్మెల్యే దివి శివరాం చాపల మాఫియాను ప్రశ్నించారు. మంగళవారం సిపిఐ బృందంతో ఆయన కలిసి రాళ్ళ పాడు కుడి కాలువ, ఎడమ కాలవ లను సందర్శిస్తూ రాళ్ళపాడు ప్రాజెక్టును పరిశీలించారు. రాళ్లపాడు రిజర్వాయర్ అధికారులతో పలు అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ రాళ్లపాడు చెరువులో చేపలు వాటి అంతటి అవే వచ్చినప్పుడు వాటికి సంబంధించి అధికారం ఒక సొసైటీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని అంతేతప్ప అధికారికంగా ఎవరు వేలంపాట వేసి వారికి హక్కులు కల్పించలేదని అలాంటి సందర్భంలో చేపల మాఫియాను ఎందుకు అధికారులు నాయకులు ప్రోత్సహిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మారిందని ఆయన అన్నారు. ఒకవేళ సొసైటీ వారు చేపల పెంపకానికి వారు ఉంటే వారికి వచ్చే ఆదాయంలో మూడో వంతు భాగం రాళ్లపాడు రిజర్వాయర్ కు అందించాలని తద్వారా వచ్చిన ఆదాయంతో రాళ్లపాడు రిజర్వాయర్ కి సంబంధించిన పనులు, మరమ్మత్తులు చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. రాళ్లపాడు చెరువులో ఇంకను చేపలు మాఫియా కొనసాగితే పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని దానిని నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన అన్నారు. రాళ్లపాడు చెరువులోని నీటిని చెరువు నుండి ఫిల్టర్ అయ్యి గ్రామంలోని ప్రజలు తాగే నీటి నమూనాలను తీసుకోవడం జరిగిందని వాటిని పరీక్షలు చేయించి తద్వారా కార్యాచరణ రూపొందించుకుంటామని ఆయన అన్నారు. కందుకూరు శాసనసభ్యులతో పాటు ఉదయగిరి శాసనసభ్యులు సైతం ఈ ప్రాజెక్టు విషయంలో చొరవ తీసుకొని రైతులకు మేలు కలిగేలా ఇద్దరు శాసనసభ్యులు చూడాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ రాళ్లపాడు లో తాగునీరు సాగునీరు కు సంబంధించి ప్రజలకు ఉపయోగకరంగా ఉందని వాటిని కలుషితం చేస్తూ చాపలు మాఫియా పెట్రేగిపోతుందని ఆయన దుయపట్టారు. రాళ్లపాడు ప్రాజెక్టు చెరువులో అధికారికంగా చేపలు పెంచేందుకు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని అయితే వారు చేపల పెంపకం పెంచుతూ దర్జాగా డబ్బులు గడుస్తున్నారని వాటిని అరికట్టేందుకు నాయకులు తో పాటు అధికారులు సైతం వెనకడుగు వేస్తున్నారంటే వారికి ఉన్న అండదండలు మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఏది ఏమైనా రాళ్లపాడు చెరువులో చేపల పెంపకం ఉపయోగపడేలా తగ్గించి తద్వారా తాగునీరు, సాగునీరుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాళ్లపాడు ద్వారా వచ్చే నీటిని తాగునీరు తాగునీరుగా ఉపయోగించకుండా ప్రజలకు రైతులకు ఇబ్బంది కలిగించేలా చేపల మాఫియా ఉందని వాటిపై అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా జరగకపోతే ప్రజా సంఘాలతో పాటు రైతు సంఘాలు ప్రజలను కలుపుకొని పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ఆయన హెచ్చరించారు. ఎడమ కాలువ కుడి కాలువ వద్ద జంగిల్ అధికంగా ఉందని వాటిని తొలగించాల్సిన బాధ్యత అధికారులకు ఉన్న చోద్యం చూస్తూ ఉండటం ఎంతవరకు న్యాయమని ఇదే నా ప్రభుత్వానికి రైతులపై ఉన్న మధ్య ప్రేమ అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే కాలవలు చుట్టూ ఉన్న జంగిల్ ను తొలగించి రైతులకు ఉపయోగకరంగా రాళ్లపాడు చెరువును తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాళ్లపాడు పరిరక్షణ సమితి నాయకులు కాకుమాను మాధవరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, తోకల వెంకటేశ్వర్లు, వై. ఆనందమోహన్, సుధాకర్, సుభాన్, ప్రాజెక్టు ప్రాంత రైతులు పాల్గొన్నారు.





# ఈ నెల 3 నుంచి వాసవి కన్యకాప రమేశ్వరి శరన్నవ రాత్రులు

## ముస్తాబవుతున్నా అమ్మవారి ఆలయం -పలువురు ప్రముఖుల కు ఆహ్వానం

## 3 నుంచి 14 వరకు రోజుకోక అలంకారంలో దర్శనం ఇవ్వనున్న వాసవిమాత








**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 1**

గిద్దలూరు పట్టణంలో మెయిన్ బజారులో వెలసిన శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంవా నిర్వహేంచేందుకు ఆర్యవైశ్య సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది ఈ వేడుకలు ఈనెల 14 వరకు కనుల విందుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతినిత్యం వేడుకల సంధర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు కాకుండా అమ్మవారికి ప్రత్యేక పూజలు, వేదపారాయణం, కుంకుమార్చన లు జరుపుతారు దీంతో ఆర్యవైశ్య సంఘం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్ రెడ్డి ని, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబును ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానిచ్చారు . 3వ తేదీ ధ్వజారోహణ కార్యక్రమాలు మొదలౌతాయి, అనంతరం వాసవిమాత రోజుకో అలంకారంలో సాయంత్రం వేళ దర్శనంఇస్తారు ఇందులో భాగంగా 3 వతేది రాజరాజేశ్వరి అలంకారం 4న ధనలక్ష్మి గా 5న గాయత్రి 6న అన్నపూర్ణ గా 7న మీనాక్షి గా 8న పార్వతీదేవి గా 9 మూలా నక్షత్రం సరస్వతి దేవిగా 10 న మహిషాసుర మర్ధని గా 11 కామాక్షి దేవిగా 12 న విజయలక్ష్మి దేవిగా దర్శనం ఇస్తారు ఇదే రోజు శమి దర్శనం ఆలయంలో ని సీతారామ లక్ష్మణుల నగరోత్సవం నిర్వహిస్తారు స్వామి వార్లు శమి దర్శనము ప్రత్యేక పూజలునిర్వహిస్తారు 14 న వాసవికన్యకా పరమేశ్వరి గ్రామోత్సవం అంగరంగవైభవంగా నిర్వహిస్తారు 14వ తేదీ అమ్మావారు కోవెలకు చేరుకున్నా తరువాత వసంతోత్సవం తో దసరా వేడుకలు ముగుస్తాయి ఈవేడుకల్లో నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

## ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజా ప్రతినిధులు





**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 1**

కంభం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన టి. వీరభద్రా చారి ని మంగళవారం సర్పంచ్ షేక్ .మహబూబ్ పీరా మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ఎంపిటిసిలు రఫీ ఆనంద్ వైసిపి సీనియర్ నాయకులు చెగిరెడ్డి ఓబులరెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు. అందరికీ అందుబాటులో ఉండి పనిచేస్తానని సర్పంచులు ఎంపిటిసిల సహకారం తమకు ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం ఆయా పరిధిలో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అందరి సహకారంతో ముందుకు వెళ్దామని మనం ప్రజల కోసం పని చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం - శాసనసభ్యులు ఉగ్ర





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 1**

కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అభినందనీయమని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కోసం పట్టణ ప్రముఖులు వేమ ధర్మ రూ.10వేలు, షేక్ ఖాజా రూ.10వేలు నగదును అందజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారుల జీవనానికి ఆసరా

### అవ్వాతాతల మోముల్లో ఆనందం



**పెన్ పవర్ అక్టోబర్ 1**

ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఒకటవ తేదీ పెన్షన్ ని పంపిణీ చేయడం చాలా ఆనందదాయకమని అడుసుమల్లి నరసింహులు అన్నారు. మంగళవారం బొట్లగూడూరు గ్రామపంచాయతీలోని రఘునాధపురం, కమ్మవారిపాలెం మరియు అప్పమాంబపురం గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ అచ్చమాంబ దేవస్థాన చైర్మన్ అడుసుమల్లి నరసింహులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 6:00 నుండి పెన్షన్ పంపిణీ చేసే అధికారులు, టిడిపి నాయకులు తమ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచు మాల్యాద్రి, అల్లూరి మాల్యాద్రి, అడుసుమల్లి సురేష్ బాబు , మెలింగి జనార్ధన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు



**కావలి : పెన్ పవర్ న్యూస్ అక్టోబర్ 1**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని రెడ్ క్రాస్ భవనమునందు మంగళవారం కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ మరియు కావలి రూరల్ మండలం చెకుముకి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ పి. శివప్రసాద్, డాక్టర్ ఆనంద్ లు ప్రశ్నాపత్రములు జె.వి.వి. పుస్తకములు ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ పి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్ ను పెంపొందించుకుని, మూఢనమ్మకాలు విడనాడాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలి పట్టణము మరియు కావలి రూరల్ మండలం నుండి 26 స్కూల్స్ పాల్గొనగా, వాటిలో కావలి పట్టణ ప్రైవేట్ స్కూల్స్ తరపున 'ఓవెల్ మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నలంద టాలెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్,కావలి పట్టణ గవర్నమెంట్ స్కూల్స్ తరపున కావలి జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్,అదేవిధంగా కావలి రూరల్ మండలం నుండి గౌరవరం జిల్లా పరిషత్ హై స్కూల్స్ ను అక్టోబర్ 27వ తేదీన నెల్లూరులో జరగబోవు జిల్లా చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక కాబడినారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టిసుబ్బారామ శర్మ, ముఖ్య అతిధులు డాక్టర్ పి. శివకుమార్, డాక్టర్ ఆనంద్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పాపిశెట్టి జానకిరామ్, కావలి పట్టణ జె.వి.వి. ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ,సి కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సి.హెచ్ శారద, ఎస్.కె. ఖాదర్ భాష, శ్రీకర్ల వెంకయ్య, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ రీజినల్ మేనేజర్ సి.వి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చెకుముకి పోటీలు - బహుమతులు అందజేత

## బెస్తవారిపేట ఎంఈఓ సివి రమణారెడ్డి

**బెస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 1**

విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి లో విద్యార్థిని విద్యార్థులకు చెకుముకి పోటీలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం బేస్తవారిపేట లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ చెగిరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీస్తాయని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఆర్ రంగరాజు మాట్లాడుతూ పిల్లలలో పోటీ తత్వాన్ని పెంచేందుకు విజ్ఞానం వైపు నడిపించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని తెలిపారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను ఉన్నత భవిత వైపు నడిపిస్తాయని తెలిపారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ పూసలపాడు ప్రథమ స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో బేస్తవారిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, తృతీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ గలిజేరుగుళ్ళ స్కూలు నిలిచాయి. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో కావ్య స్కూల్ ప్రథమ స్థానంలో ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వృద్ధులను గౌరవించుకోవాలి- జడ్జి కె.భరత్ చంద్ర



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 1**

ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని వాసవి వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, వాసవి ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ వృద్ధులను గౌరవించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. వృద్ధులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపే హక్కులు, చట్టాల పై అవగాహన కలిగిస్తూ 'తల్లిదండ్రులు, వృద్ధుల శ్రేయస్సు, సంరక్షణ చట్టం-2007 పై కూడ అవగాహన కలిగించారు. తల్లిదండ్రులు, వృద్ధులకు ఈచట్టం ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు, వారి సంరక్షణ సరిగా జరక్కపోయినా తల్లిదండ్రులు లేదా వృద్ధులను వదిలించుకోవాలని చూసిన సంతానం లేదా బంధువులకు ఈచట్టం ప్రకారం మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.5 వేల వరకు జరిమానా లేదా రెండూ కలిపి విధించే అవకాశం ఉందనితెలిపారు. కార్యక్రమంలోని వృద్ధులకు పెన్షన్ కూడా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య, న్యాయవాది షేక్ సుమైర్, న్యాయవాదుల గుమస్తాల రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ యాసిన్, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, కోఆర్డినేటర్ నవ కుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి మాంసం దుకాణాల మూసివేత

## నగరపంచాయతీ కమీషనర్ వెంకటాదాస్

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 1**

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో తేదీ : 02- బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని చికెన్ మటన్ చేపలు , ఇతర మాంసము విక్రయములను నిషేధించడం అయినది నగరపంచాయతీ కమీషనర్ వెంకటాదాస్ తెలిపారు తేదీ 02-న చికెన్ మటన్ చేపలు , ఇతర మాంసపు దుకాణములను, హోటల్ లను మూసి వేయ వలసినదిగా తెలియజేశారు ఇందుకు భిన్నముగా ప్రవర్తించిన వారిపై మున్సిపల్ చట్టం 1965 మేరకు చర్యలు తీసుకొన బడునని కమీషనర్ హెచ్చరించారు.



## బేస్తవారిపేట మండలంలో

# 98 శాతం పెన్షన్ల పంపిణీ

### ఎంపిడిఓ రంగనాయకులు



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 1 :**

బేస్తవారిపేట మండలంలో అక్టోబర్ నెలకి సంబంధించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం బేస్తవారిపేట మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో 98 శాతము పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రంగనాయకులు తెలిపారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమైన పెన్షన్ల కార్యక్రమం గ్రామ సచివాలయాల సిబ్బంది మరియు సెక్రటరీల ద్వారా పంపిణీ చేయించామని తెలిపారు. బేస్తవారిపేట మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో చేనేత, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు మొత్తం 7176 పెన్షన్లు ఉండగా అందులో 98 % శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ కారణాలతో అందుబాటులో లేని వారికి పెన్షన్లు అందజేయలేదన్నారు. మండలంలో 98 శాతం పెన్షన్లు అందజేయడం జరిగిందని ఎంపిడిఓ రంగనాయకులు తెలిపారు.

# వక్తృత్వ పోటీలో సూరేపల్లి విద్యార్థిని ద్వితీయ స్థానం



**భట్టిప్రోలు,పెన్ పవర్ అక్టోబర్ 1**

జిల్లాస్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీలో భట్టిప్రోలు మండలంలోని సూరేపల్లి వీ పి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిబొట్ల శ్రీనివాస శర్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో 'సేవ్ ద గరల్ చైల్డ్' అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శనగపల్లి నవ్య పాల్గొని ద్వితీయ స్థానం సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నవ్యను ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు పెసర్లంక విద్యార్థులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ అక్టోబర్ 1:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో మండలంలోని పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా సాయి సెలక్షన్స్ కు పాల్గొన్న పోతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ క్రీడలలో భట్టిప్రోలు మండల స్థాయి మరియు వేమూరు నియోజకవర్గ స్థాయిలో అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్ లలో విజేతలుగా నిలిచారన్నారు. పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో సెలక్షన్స్ లో పాల్గొనబోతున్నట్లుఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ షేక్ మహబూబ్ బాషా,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి వెంకట ప్రసాద్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సత్యానికి ప్రతిరూపం "సైన్స్"

**అనారోగ్యం ఉన్నచోట వైద్యంతో కూడిన శస్త్ర చికిత్స ఎంత ముఖ్యమో, అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రభావం అంతే ముఖ్యము.**

**డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, అందవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయి.**

**డాక్టర్ జె వి నారాయణ**

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్1**

జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్ష స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సైన్సు సత్యానికి ప్రతిరూపమని, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, సంస్కరణ వాదాన్ని, శాస్త్రీయ పరిశీలన పెంపొందించడం ప్రతి పౌరుని విధి అని చెప్పిన భారత రాజ్యాంగము ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల కన్నా విశిష్టమైనది అన్నారు. డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను చెకుముకి సైన్స్ సంబరాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాలను, ఉపాధ్యాయులను అభినందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో సృజనాత్మకత, ఊహాశక్తిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. డాక్టర్ జి.కె.మోహన్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానము అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, అందవిశ్వాసాలు పటాపంచలై శాస్త్రీయ భావాలు





ప్రజల్లో ఏర్పడతాయని, సైన్స్ తగ్గిపోయే కొద్ది చాందస భావాలు ప్రబులుతాయని, హతువాదము కనుమరుగు అవుతుందని, మానవత్వము మట్టి పాలవుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ ఆది కాలము నుండి ఆధునిక కాలం వరకు, వానరం నుండి నరుని వరకు, రాతి యుగము నుండి రాకెట్ యుగం వరకు, పూరి గుడిసె వాసి నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు జరుగుతున్న పరిణామములో శాస్త్రము, శాస్త్రీయత, శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచన ఉంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అన్నారు.

అందుకోసమే విద్యార్థులు శాస్త్రీయతకు హాయ్ చెప్పాలని, సూడో సైన్స్ కు నో చెప్పాలని, సైన్స్ సై చెప్పాలని, శాస్త్రీయ ప్రచార ఉద్యమానికి జై కొట్టాలని, దేశం కోసం సైన్స్ అని నినదించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించి వాటిని నిర్మూలించేందుకు, సైన్స్ పట్ల ఆశక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను తీసేందుకు జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి చెకుముకి సంబరాలలో పాల్గొన్న 21 టీమ్ ల ఫలితాలను ప్రకటించారు. అతిథుల మధ్య చెకుముకి మండల స్థాయి ప్రశ్నాపత్రాల విడుదల జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి అనురాధ ,కంటి వైద్యులు జి సుదర్శన్ రెడ్డి, కరస్పాండెంట్ పివి తిరుపతిరెడ్డి, ప్రవేట్ పాఠశాలల సంఘం నాయకులు కె. రామిరెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు డి.జి.బ్రహ్మానంద రెడ్డి, కొండేటి రాజా, వివిధ పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ, ద్వితీయస్థానాలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కైవసం చేసుకుంది. తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ పాఠశాల, కృష్ణం శెట్టి పల్లె కైవసం చేసుకుంది. ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ తృతీయ స్థానాలను సూర్య విద్యా నికేతన్ గెలుపొందగా, ద్వితీయ స్థానాన్ని అరుణోదయ స్కూల్ కైవసం చేసుకుంది. జిల్లాస్థాయి పరీక్షకు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల టీం, సూర్య విద్యా నికేతన్ టీం ఎన్నికైనట్లు పరీక్ష నిర్వాహకులు డి వెంకటేశ్వర్లు ప్రకటించారు. విద్యార్థులకు ప్రశంశాపత్రాలు, మెమెంటోలు, బహుమతుల రూపంలో పుస్తకాలు, ప్యాడ్స్, పెన్నులు ప్రధానం చేశారు.

## శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థాన భూములు కౌలుకు బహిరంగవేలం



**పలమనేరు అక్టోబరు 01,(పెన్ పవర్)**

పట్టణంలో వెలిసిన ప్రసిద్ధ శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన భూములను కౌలుకు ఏడాది పాటు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాటను ఈనెల 5వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు ఆలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కమలాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆలయానికి సంబంధించిన భూములు గంగవరం మండలం నందుగల సర్వేనెంబర్ 285/3 లో నాలుగు ఎకరాల 20 సెంట్లు,రెంటకుంట్ల నందు సర్వేనెంబర్ 422/8 లో 39 సెంట్లు, 452/4 లో 82 సెంట్లు,457 లో రెండు ఎకరాల 40 సెంట్లు, పలమనేరు నందుగల సర్వేనెంబర్ 372/3 లో 81 సెంట్లు భూములకు సంబంధించి వేలంపాటను ఎండోమెంట్ అధికారుల సమక్షంలో ఆలయ ఆవరణలో జరుతుందన్నారు. అయితే ఈ వేలం పాటలో పాల్గొన దలచిన పాటదారుడు డిపాజిట్ నిమిత్తం 10వేల రూపాయలు చెల్లించాలని,పాట ముగిసిన వెంటనే పాట మొత్తాన్ని హెచ్చు పాటదారుడు చెల్లించి రసీదు పొందాలని కార్య నిర్వహణ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్**






**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 1**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని వేలూరు, ఉప్పలపాడు గ్రామాల్లో పొలంబడి పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయపరంగా ఎటువంటి సమస్యలు ఉన్న, వాటిని తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు అలాగే వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ, రైతులు వ్యవసాయకంగా, ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ సూచించారు అలాగే కార్యక్రమంలో భాగంగా వేలూరు, ఉప్పలపాడు గ్రామాల్లోని రైతులు సాగుచేసిన వివిధ పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ అవసరమైన సలహాలు సూచనలను రైతులకు అందించారు ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనుభవాలే మన పురోగతికి ఆధారం

### అందుకే వృద్ధులు మనకు భారం కారాదు !!

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 1**

గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం గా జరుపుకోవడం అందరికీ విదితమే. ఈ సందర్భాన్ని పురస్కరించమని గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 'గిద్దలూరు ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది కలిసి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సాధక బాధకలను వాటి నివారణోపాయాలను గురించి వక్తలు ప్రసంగించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు మాట్లాడుతూ వృద్ధులకు ఆరోగ్యపరంగా కీళ్ల నొప్పులు, కంటి చూపు మందగించడం, ఒళ్ళు నొప్పులు బిపి షుగర్ లాంటి దీర్ఘకాలిక జబ్బులు ఉంటాయని వాటన్నిటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు 'మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించిన గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గంజి వీరయ్య ,నరసింహులు రామకృష్ణ శివకృష్ణ కృష్ణయ్య ,మూర్తయ్య రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తమ సేవా సంస్థ తరఫున గిద్దలూరు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎవరైనా మరణిస్తే వారిని స్మశానంకు తీసుకు వెళ్ళడానికి శాంతిరథం



ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అవసరమైన వారికి ఫ్రీజర్ బాక్స్ ఎలాంటి రుసుము లేకుండా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఆసుపత్రిలోని త్రాగునీరు వసతి ' స్కూల్లో సేవా కార్యక్రమాలు వంటివి ఎన్నో కార్యక్రమాలు తమ సేవా సంస్థ తరఫున చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తమ సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నట్టు తెలిపారు. వృద్ధులు ఎవరైనా ఏమైనా సమస్య ఉంటే తమకు తెలిపితే తమకు అనుకూలమైన సేవను చేయగలమని తెలిపారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ సభ్యులను ఆసుపత్రి వైద్యులు దుశ్శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## పూసలపాడు ఒందుట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమ



**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 1**

బేస్తవారిపేట మండలంలోని పూసలపాడు మరియు ఓందుట్ల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం - చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఏడిఏ నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టు పరిశ్రమ శాఖ తరపున పట్టు పరిశ్రమ అభివృద్ధి కొరకు మల్బరీ షెడ్ యూనిట్ కాస్ట్ నాలుగు లక్షల 50 వేల రూపాయల్లో మూడు లక్షల 37 వేల రూపాయలు రాయితీ ఇస్తారని అలాగే మల్బరీ మొక్కలు నాటుకునేందుకు ఒక యూనిట్కు 45 వేల రూపాయలు పూర్తి రాయితీతో అందిస్తారనితెలియజేసినారు. ఉద్యానవన శాఖ అధికారినీ శ్వేత మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను ప్యాక్ హౌస్ నిర్మాణం కొరకు నాలుగు లక్షల రూపాయలు పూర్తి ధర కాగా అందులో 50% రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ వస్తుందని తెలియజేసినారు. కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించుకొని ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలనితెలియజేసినారు. మండల వ్యవసాయ అధికారి జక్క మెర్సీ మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలకు అవసరం మేరకే ఎరువులు, పురుగుమందులు వాడుకొని ఖర్చులు తగ్గించుకోని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొలాలు సందర్శించడం జరిగినది. పత్తి పైరులో తెల్ల దోమ ఉధృతంగా ఉండడం గమనించడం జరిగింది. దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రామ్స్ ఒక లీటరు నీటికి ఒ ఐదు మిల్లీ లీటర్ల వేప నూనె ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో , వి ఏ ఏ నవీన్, మరియు పూసలపాడు, ఒందుట్ల గ్రామ రైతులు పాల్గొనినారు.

## బాధ్యతాయుతంగా పనిచేయండి: ఎంపీపీ ఉషారాణి మురళి

**దొనకొండ అక్టోబర్ 1 పెన్ పవర్**

మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు బోరి గొర్ల ఉషారాణి మురళి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశమునకు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు అధ్యక్షరాలు మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతముగా పనిచేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే అభివృద్ధి పథకాలను అందరికీ అందేలా చూడాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో పని చేసుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని మాట్లాడుతూ మండలంలో 63 అంగన్వాడి కేంద్రం ఉన్నాయని అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం ఇచ్చే విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని చిన్నపిల్లలకు, గర్భిలకు, బాలింతలకు అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ ఏ ఈ ఎస్ కే నాగూర్ మాట్లాడుతూ గతంలో మండలం మొత్తానికి ఒకే సబ్ స్టేషన్ ఉండదని దాని ద్వారా విద్యుత్తు అప్ అండ్ డౌన్ వచ్చేదని ఇప్పుడు మండలంలో ఐదు సబ్ స్టేషన్లు ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారని తెలిపారు. మండలంలో వ్యవసాయం సంబంధించి 5135 విద్యుత్ సర్వీసులు, గృహాలకు మరియు వాణిజ్య సంబంధించి 10898 సర్వీసులు ఉన్నాయని తెలిపారు. ఆర్ బి ఎస్ ఎస్ స్కీమ్ గురించి మరియు సోలార్ విద్యుత్ గురించి వివరించారు. పంచాయతీరాజ్ ఏ ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలానికి ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ గ్రాంట్ కింద సైడ్ కాలవలు, సీసీ రోడ్లకు మూడు




కోట్లు మంజూరే అని త్వరలో పని మొదలు పెడతామని తెలిపారు. ఏపీవో దేవయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అన్ని పంచాయతీలలో గ్రామసభలు జరిపిస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ, ఏ పి ఎం జి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి ఎం సాంబశివరావు, హౌసింగ్ ఏఈ రామ్మోహన్ రావు, సిడిపిఓ సిహెచ్ భారతి అన్ని శాఖల అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బగళాముఖీ అమ్మవారిని దర్శించుకున్న కరీంనగర్ ఎంపీ వెంకటేష్





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 1:**

బాపట్ల జిల్లా చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయానికి తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత గొర్లకుంట వారు ఆలయానికి విచ్చేసి అమ్మవారి ఆలయ విశేషాలు తెలుసుకున్నారు అయితే మధ్యాహ్న సమయంలో రావడం వలన దర్శనం కలుకగా కొంత నిరాశ చెందినా...అసలు ఈ ఆలయానికి రావటం నా పూర్వజన్మ సుకృతంగా భావించానని ఈ గుడికి సంబంధించిన విశేషాలు తన దగ్గర ఉండే సిబ్బంది చందోలు వాసి అయిన ముస్లిం వ్యక్తి చెప్పడం ద్వారా ఈ ఆలయానికి విచ్చేశానని మరొక మారు తప్పనిసరిగా కుటుంబ సభ్యులతో విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొంటానని తెలియపరిచారు వారి వెంట ప్రముఖ పారిశ్రామికవేత్తలు పొనుగోటి శ్రీనివాసరావు, జోగినపల్లి రాజేష్ రావు విచ్చేశారు వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ విశేషాలు తెలియపరుస్తూ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదములను కార్యనిర్వహణాధికారి కే నాగేశ్వరరావు బహూకరించారు

## ఆటల పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 1**

మండల స్థాయి ఆటల పోటీలలో 29 మంది ఎంపిక కాగా నియోజకవర్గ స్థాయిలో 14 మంది స్కూల్ ఆటల పోటీలలో జిల్లాస్థాయి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య తెలిపారు. కంచర్ల వారి పల్లి హైస్కూల్ నందు గత నెల 26, 27, 28 తేదీలలో జరిగిన ఆటల పోటీలలో నియోజకవర్గస్థాయి పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిడి జాన్ తెలిపారు. ఈపోటీలు అండర్ 14లో బాలురు, అండర్ 17 బాలులు విభాగంలో జరిగాయి. అథ్లెటిక్స్ విభాగంలో ఐదుగురు, చెస్ ఒకరికి, వాలీబాల్ పోటీలలో నలుగురు, కబడిలో నలుగురు మొత్తంగా 14 మంది విద్యార్థులు జిల్లాస్థాయి ఆటల పోటీలో అర్హత సాధించారు. ఈసందర్భంగా పిడి జాన్ ని ఎస్ఎంసీ చైర్మన్ పందిటి మోహన్ ఘనంగా సన్మానించారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ అక్టోబర్ 1:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 26వ తేదీన శ్రీ సత్యసాయి సేవా సంస్థల బాలవికాస్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు మాట్లాడుతూ "భగవంతుడు ఒక్కడే నా నిజమైన స్నేహితుడు" అనే అంశంపై 7,8,9,10 వ తరగతుల కు చెందిన తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో 162 మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలకు ఈరోజు బహుమతులు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, బాల వికాస్ సేవాదళ్ తూనుగుంట్ల శ్రీధర్, భట్టిప్రోలు బాల వికాస్ భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు,దివి రామకృష్ణ,బాల వికాస్ గురువులు ఎం శ్రీ సత్యరత్న,డి లక్ష్మీపార్వతి,సిహెచ్ లక్ష్మీప్రసన్న పాల్గొని విజేతలైన ఏ సుధశ్రీ,కే కావ్య,కే ప్రణీత సాయి, పి సుమంత్,జి రుయానా,పి హరిత,డి మహాలక్ష్మి లకు బహుమతులు అందించి, అభినందనలు తెలియజేశారు.



## హెల్మెట్ లేని ప్రయాణం అత్యంత ప్రమాదకరం

### బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు




**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 1:**
కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో హెల్మెట్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి డిఎస్పి రామాంజనేయులు సీఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీందర్ వాహన వినియోగదారులకు తగిన సూచనలు చేశారు. డిఎస్పి రామాంజనేయులు హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. సీఐ హరికృష్ణ మాట్లాడుతూ హెల్మెట్ ధరించుటవలన మిమ్మల్ని మీరు రక్షించుకోవటమే కాకుండా మీ కుటుంబాలను కూడా కాపాడుకున్న వారవుతారని తెలియజేశారు. కర్లపాలెం ఎస్సై రవీందర్ మాట్లాడుతూ అందరూ హెల్మెట్ ధరించాలని అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు.

## నేడు మద్యం మాంసం విక్రయాలు చేయరాదు

### ఎస్ ఐ నరసింహారావు




**పెన్ పవర్, కంభం అక్టోబర్ 1**
కంభం పరిసర గ్రామాలలో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మాంసం విక్రయాలు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని కోరారు. అలాగే అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆయా షాపుల వారిని హెచ్చరించారు. మాంసం మద్యం విక్రయాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎవరన్నా మాంసం విక్రయాలు చేసినా లేదా అక్రమంగా మద్యం అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన తిరువీధి ప్రసాద్





**కావలి, పెన్ పవర్ న్యూస్ అక్టోబర్ 1**
రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఒకటవ తేదీన పంపిణీ చేస్తున్న పింఛన్ల కార్య క్రమంలో భాగంగా కావలి శాసన సభ్యులు కావ్యా కృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 20 వ వార్డులో ఆర్యవైశ్య నాయకులు తిరివీధి ప్రసాద్ ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల పెన్షన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేస్తుంటే ప్రతి ఒక్కరూ కూడా చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఇదివరకు వాలెంటర్ల ద్వారా కూడా ఇంత తొందరగా లబ్ధిదారులకు పెన్షన్లు ఇచ్చేవారు కాదని అన్నారు. ఎంత పెద్ద వరదలు వచ్చిన పెన్షన్లు ఏ మాత్రం లేటు చేయకుండా ఎప్పటిలాగే 1వ తేదీన పంపిణీ చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అలాగే ఇంత ఉదయాన్నే తెల్లవారుజామునే లబ్ధిదారులకు మా చేతుల మీదుగా పెన్షన్లు అందించే అవకాశాన్ని ఇచ్చిన మా అధినాయకుడు కావలి శాసన సభ్యులు కావ్యా కృష్ణా రెడ్డి కి ఎంతో రుణ పడి ఉన్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అంగన్వాడీలకు ఉపకరణాలు అందజేత



**పలమనేరు అక్టోబరు 01,(పెన్ పవర్):**
దాతల సహకారంతో పట్టణంలోని పలు అంగన్వాడీలకు అవసరమైన ఉపకరణాలను అందజేసారు. మంగళవారం పట్టణానికి చెందిన నాగమణి చారిటబుల్ ట్రస్ట్ శ్రీపురం సీతారామయ్య మరియు రత్నాబయో లైఫ్ రత్నారెడ్డి,గంగిరెడ్డి ల సంయుక్త భాగస్వామ్యంతో గాంధీనగర్ లోని అంగన్వాడి సెంటర్ లకు ఉపాధ్యాయులను ఆహ్వానించి సుమారు 20వేల రూపాయలు విలువ కలిగిన కుక్కర్లు, చాపలు,త్రాగునీటి క్యాన్లను అందించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.ఇందిరా ప్రియదర్శిని, సూపర్ వైజర్ నజ్మా,దాత శ్రీపురం సీతారామయ్య, నరేంద్ర మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి

### ఎక్కువ నికర ఆదాయం దిశగా -రైతులను ప్రోత్సహించడం పొలం పిలుస్తోంది లక్ష్యం !!

### మండల వ్యవసాయ అధికారి -విజయభాస్కర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 1**
తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులను ప్రోత్సహించడం పొలం పిలుస్తోంది కార్యక్రమ ముఖ్య లక్ష్యమని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలంలోని ఉయ్యాలవాడ , గిద్దలూరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ , బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల చొప్పున వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను సందర్శించి పొలం బాట పంటల సాగు పై చర్చలు నిర్వహిస్తామని, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరవేయడం, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, క్షేత్ర సమస్యలను తక్షణ పరిష్కారం సూచించడం, తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులను ప్రోత్సహించడం మొదలైనవి ఈ కార్యక్రమం యొక్క



ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2024-25 రబీ సీజన్ కి సంబంధించి శనగ విత్తనాలు ప్రభుత్వం ద్వారా 25 శాతం రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని జె జి -11 రకం (క్వింటా) పూర్తి ఖరీదు రూ. 9400/- సబ్సిడీ రూ.2350/- రైతు చెల్లించ వలసిన మొత్తం రూ. 7050/-కెఏకే -2 రకం (క్వింటా) పూర్తి ఖరీదు రూ.12100/- సబ్సిడీ రూ.3025/- రైతు చెల్లించ వలసిన మొత్తం రూ. 9075/- అని తెలియజేసారు. ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ ఉద్యాన, కూరగాయ




పంటల విస్తీర్ణం పెంచడం, ఉద్యాన శాఖ ద్వారా అమలయ్యే పథకాలు, బిందు , తుంపర సేద్యం యొక్క ప్రాముఖ్యత, సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, పత్తి మొదలైన పంటలను క్షేత్ర పరిశీలన చేశారు కందిలో వచ్చు వెర్రి తెగులు వాటి నివారణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,పట్టు పరిశ్రమ శాఖా అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ పట్టు పరిశ్రమ సహాయకురాలు సురేఖ,బహుళ విస్తరణ అధికారి కాసిం, వెటర్నరీ అసిస్టెంట్ జ్యోత్స దేవి ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 1**
ఒంగోలు పట్టణం ఎన్జీవో హాల్ లో మంగళవారం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జిల్లా పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు యస్సి హోదా కల్పించు విషయంలో జస్టిస్ బాలకృష్ణన్ కమిటీ ని నియమించిందని,ఆ విషయమై అలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు గద్దపాటి విజయరాజ్ గత నెల నెల 6 తారీఖున జస్టిస్ బాలకృష్ణన్ నివాసంలో గంటన్నర పైగా చర్చించిన మీదట దళిత క్రైస్తవులకు హోదా కల్పించాలని నివేదిక సమర్పించారు.ఈ సందర్భంగా దళిత క్రైస్తవులను చైతన్య పరుస్తూ భవిష్యత్ లో ఆచరించవలసిన కార్యాచరణ సిద్ధం చేయడానికి ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బ్రదర్ గద్దపాటి విజయరాజు విచ్చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలు నోరు తెరవాలని న్యాయం జరిగే వరకూ దళిత క్రైస్తవులు నిద్రపోరని పిలుపునిచ్చారు.తమ హక్కుల కోసం వచ్చే నెలలో పది లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. భారత రాజ్యాంగం తన ప్రజలకు ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ 1950 ప్రశంసల ఆర్డర్ మూడో పేరాను తొట్టిదారిన ప్రవేశపెట్టి దేశంలోని దళితులు హిందువులుగా ఉంటేనే ఎస్సీ హోదా ఉంటుందని ఇతర మతాలకు వెళితే ఎస్సీలుగా పరిగణించబడరని అన్యాయమైన చట్టాన్ని చేశారని మండిపడ్డారు.1956వ సంవత్సరములో సిక్కులకు మినహాయింపునిచ్చి 1990 సంవత్సరములో బౌద్ధులకు మినహాయింపునిచ్చి నేటికి 74 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికిని క్రైస్తవులుగా మారిన దళితులకు అన్యాయం చేస్తూ ఎస్సి హోదాకు దూరం చేశారన్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో కమిషన్లు వేశారు అన్ని కమిటీలు కూడా ఏకతాటిగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వడం సమంజసం అని నివేదిక ఇచ్చారు.అయినప్పటికి నేటికి ఏ ప్రభుత్వం కూడా చొరవ చూపకుండా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అందని ద్రాక్షగానే చేశారన్నారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులను చైతన్యపరిచి ఎస్సీ హోదా సాధన వైపు ఏకతాటిపై నడిపించుటకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధపరచడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మనదేశంలోని అగ్రకులాల వారు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారు ఒసీలుగానే పరిగణించబడతారు.బీసీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించినట్లయితే బీసీలు గానే పరిగణించబడతారు. ఎస్టీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించినట్లయితే ఎస్టీలుగానే పరిగణించబడతారు. అయితే 75 సంవత్సరాలుగా దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించి న ట్లయితే ఎస్సీలుగా పరిగణించబడకుండా అన్యాయం చేస్తూనే ఉన్నారు. మతం మారిన కులం మారదని తెలిసినప్పటికీ,వారి ఆర్థిక రాజకీయ సామాజిక స్థితిగతుల్లో మార్పు ఉండదని తెలిసినప్పటికీ అన్యాయం కొనసాగుతూనే ఉంది. రాజ్యాంగంలోని 14వ ఆర్టికల్ తన పౌరులకు ఇచ్చే సమానత్వపు హక్కును భంగపరుస్తూ ఆర్టికల్ 25 నుండి 28 గల మత స్వాతంత్రపు హక్కును కాలరాస్తూ అన్ని ప్రభుత్వాలు కాలయాపన చేస్తూనే ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే 1950 రెసిడెన్షియల్ ఆర్డర్ మూడవ పేరాను రద్దు పరచి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జాతీయ అధ్యక్షులు బ్రదర్ గద్దపాటి విజయరాజ్ కేజీ బాలకృష్ణ కమిటీని,కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని పది లక్షల మందితో సంతకాల సేకరణ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కూడా నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ నాగేంద్ర కుమార్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బిషప్ సాంసన్ పాస్టర్ యూనియన్ ప్రెసిడెంట్ బ్రదర్ ఎస్ ఐజక్ బాబు ,మన్న చర్చి సుదర్శన్ ,పాలపర్తి విజేష్ రాజు, ప్రసాద్ బాబు, లివింగ్ స్టన్, కొడవటికంటి సామ్రాట్, శామ్యూల్ కృపాకర్, ఎద్దు శశి భూషణ్, స్టూడెంట్ జె ఏ సి అధ్యక్షులు రాయపాటి జగదీష్,దళిత రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపాలెంలో పుస్తకాల పంపిణీ





**భట్టిప్రోలు,పెన్ పవర్ అక్టోబర్ 1**
ఇటీవల కృష్ణ నది వరదల కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్న భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామపంచాయతీ శివారు పల్లెపాలెం గ్రామంలోని విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేర మంగళవారం పుస్తకాలను పంపిణీ చేశారు.భట్టిప్రోలు ఎంఈఓ ఎన్ దేవరాజ్ మాట్లాడుతూ జిల్లా జడ్జి,గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై వి ఎస్ బి జి పార్థసారథి, గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి లీలావతి ఆదేశాల మేర,మండల న్యాయ సేవాధికార సంస్థచైర్మన్,రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరదల్లో పాఠ్య నోట్ పుస్తకాలను సర్వం కోల్పోయిన ఆ గ్రామ విద్యార్థులకు పంపిణీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓలేరు గ్రామ సర్పంచ్ మేరుగ రంగారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎస్వీ నరసింహారావు గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంపై అవగాహన సదస్సు



**పలమనేరు అక్టోబరు 01, (పెన్ పవర్):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గంగవరం మండలం నందు శ్రీవాణి విద్యాసంస్థల విద్యార్థులకు రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ జయశంకర్, డాక్టర్ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన 50 సంవత్సరాల లోపు ఉన్న ఆరోగ్యవంతమైన వ్యక్తులు రక్తదానం చేయవచ్చునని, రక్తదానం చేయడం వల్ల ప్రాణదానం చేసిన వారవుతారని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని మానవత్వంతో, సేవా భావంతో ఆరోగ్య సమాజం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ మరి యు కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ.. జంక్ ఫుడ్స్ అలవాటు చేసుకోకూడదని సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థితికి ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆయన కోరారు. రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ ప్రముఖ రచయిత్రి యం.ఆర్ అరుణ కుమారి కుమారి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, భవిష్యత్తు జీవితంలో ఎదురయ్యే సమస్యలపై మనోధైర్యంతో ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లాలని ఉన్నస్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని,సమాజ సేవలో భాగస్వాములై సమసమాజం కోసం కృషి చేయాలన్నారు.

**రెడ్ క్రాస్ చిత్తూరుజిల్లా శాఖ కార్యదర్శి ఆర్. సహదేవనాయుడు మాట్లాడుతూ ...:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భాన్ని ఆవశ్యకత గుర్తిస్తూ రక్తదాన విషయంపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థినులకు చదువు ఆవశ్యకత,ఆరోగ్యరక్షణ, సేవాభావలపైన చైతన్య గేయాలు పాడి అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి మాట్లాడుతూ... సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలని రక్తదానం తోఆరోగ్య సమాజం కోసం అందరం కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండ్ శ్రీవాణి, కళాశాల విద్యార్థులు 300 మంది మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 1:**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. కర్లపాలెం మండలం దమ్మన్నవారి పాలెం గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు,నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గతంలో 1000 రూపాయలు ఉన్న పింఛన్లు 2000 రూపాయలకు చంద్రబాబు నాయుడు పెంచడం జరిగిందన్నారు అదే రీతిలో గత ఎన్నికల్లో 3000 గా ఉన్న పింఛన్ ను ఒకేసారి నాలుగు వేలు



పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు 2000 నుంచి 3000 వరకు పింఛన్ పెంచేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఐదు సంవత్సరాలు పట్టిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెల ఒకటో తేదీన ఇంటింటికి వెళ్లి 98% పైగా అందించడం జరుగుతుందని అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ పి.గ్లోరియా,డిపిఓ రవికుమార్, ఎం.ఆర్.ఓ.వెంకటరత్నం,ఎండిఓ శ్రీనివాసరావు,జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, మాడ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏమినేని శంకర్,మాడసాని బాలాజి, ఎక్స్ ఎమ్ పి టి సి బాజీ, మరియు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఎండు తెగులు సోకిన పత్తి మొక్క



**దొనకొండ అక్టోబర్ 01 పెన్ పవర్**
మండలంలోని వెంకటాపురం, ఇండ్ల చెరువు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి పత్తి, మిరప, మరియు పొగాకు పంటలను పరిశీలించారు. పత్తిలో ఎండు తెగులును గమనించారు. నివారణ కోసం కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటర్ నీటికి ఐదు గ్రాములు లేదా రెండు మిల్ మందు మూడు గ్రాముల ని కలిపి మొక్క మొదల్లు బాగా తడిసేటట్టు పోసుకుంటే మంచి ఫలితం ఉంటుందని తెలిపారు. తెగులు సోకిన మొక్కకు నాలుగు వైపుల ఉన్న మొక్కలకు కూడా పోసినట్లయితే ప్రక్క మొక్కలకు వ్యాప్తి చెదదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విన్ని బాబు ఇరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సబ్సిడీలో లభించే స్పింకర్లు, డ్రిప్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఏఓ: బి. రవికుమార్ -చేవూరు, రావూరులలో పొలం పిలుస్తోంది





**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 01:**
రైతులు ఏపీఎంఐపీ ద్వారా సబ్సిడీలో లభించే స్పింకర్లు, డ్రిప్ లను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ తెలిపారు. మండలంలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల పరిదిలో ఎంఏఓ రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రైతులకు లాభసాటి వ్యవసాయం గురించి ఎఓ పలు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం పశుసంవర్ధకశాఖకు సంభందించిన ఏహెచ్ఏ ఎం.గోపి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పదకం క్రింద గోకులం షెడ్లు మరియు సబ్సీడీ మీద జొన్న, సజ్జ విత్తనాలు 5 కేజిలు 115/- రూపాయలకు మరియు పశువుల దాణా టీఎంఆర్ 200కేజీ 1350/- రూపాయలకు, కాన్సెన్ ట్రేటెడ్ ఫీడ్ 50 కేజీ 1150/- రూపాయలకు అందజేయబడునన్నారు. కావున పశుపోషకులు ఈ సద్విషయాన్ని వినియోగించుకోవాలన్నారు. తదనంతరం వీ.ఎఫ్.ఏ సీహెచ్.కళ్యాణరావు ఏపీఎస్ఏడీఏ ద్వారా రొయ్యల చెరువులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద కాప్టివ్ నర్సరీ పాండ్ ఏర్పాటు చేసుకోవాలని, అక్వా ల్యాబ్ కావలి వారి సేవలు వినియోగించుకోవాలని, బోట్ రిజిస్ట్రేషన్ చేయించుకొని, చెరువులలో 40శాతం సబ్సీడీ ద్వారా చేప పిల్లలు నిలువ చేసుకోవడం గురించి క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమములో గ్రామ సర్పంచులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పీ రఘు, పీ.శైలజ, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకొండ వారి పాలెం వాటర్ ట్యాంకును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 01**
మాజీ మంత్రివర్యులు మన స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు రూరల్ మండల పరిధిలోని పట్టణంలో విలీన గ్రామం అయిన మానుకొండావారి పాలెం నందు గ్రామానికి మంచినీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్ ను మంగళవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు, మున్సిపల్ డిఈఈ వెంకట రమణ,ఏఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు, గ్రామ టీడీపి నాయకులు వీరారెడ్డి, మరియు వార్డు టిడిపి నాయకులు పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున విధి కుక్కల సంతానం వృద్ధి చెందకుండా కుక్కలకు వైద్యం చేసిన తర్వాత రెండు రోజులు అబ్జర్వేషన్ కోసం మాను కొండా వారి పాలెం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం నందు ఉన్నటువంటి రెండు రూములను పరిశీలించారు.

## పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి





**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 1**
కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల గ్రామంలో అక్టోబర్ 1 వ తేది తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు.అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం తెల్లవారు జామునుంచే మొదలైనట్లు తెలియచేశారు.అనంతరం సచివాలయం సిబ్బంది అర్హులైన లబ్దిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.

**మర్రిపాలెంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం**

మర్రిపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచే పంచాయతీ కార్యదర్శి గంజి గురవయ్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పెన్షన్ తీసుకొనే లబ్ధిదారులు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి మాట నిలబెట్టుకుందని, తెల్లవారుజాము నుంచే సచివాలయం సిబ్బంది ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడే గురవయ్య యాదవ్, సింగారెడ్డి జయరామి రెడ్డి,బొరిగర్ల బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.

# వైసీపీ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో అంతులేని అవినీతి..

**సోమవారం ఒక్కరోజే మాజీ మంత్రి విడదల రజిని అనుచరులపై రెండు ఫిర్యాదులు**

**పోలీసు స్టేషన్లకు క్యూ కడుతున్న బాధితులు**

**సమగ్ర విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలి**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 01:**
పాలనను గాలికివదిలి, ఐదేళ్ల పాటు నియోజకవర్గంలోని తీవ్రమైన అవినీతి, దోపిడికి పాల్పడిన మాజీ మంత్రి విడదల రజిని, ఆమె అనుచరులపై సమగ్ర విచారణ నిర్వహించి కఠిన శిక్షలు విధించాలని, బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఎన్నికైన ప్రజా ప్రతినిధులెవరైనా ప్రజలకు ఎన్ని విధాలుగా సేవ చేయవచ్చో అని ఆలోచిస్తారని, ఇందుకు భిన్నంగా విడదల రజిని దోచుకో,దాచుకో అన్న విధంగా ప్రవర్తించారని మండి పడ్డారు. ప్రతి రోజు విడదల రజిని బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ చుట్టు క్యూకడుతున్నారని, సోమవారం ఒక్క రోజే మాజీ మంత్రి అనుచరులపై రెండు ఫిర్యాదులు అందాయని, దీన్ని బట్టి ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలో ఎంతటి అవినీతి చోటు చేసుకుందో అర్థమౌతుందన్నారు.

**అక్రమ వసూళ్లపై విచారణ నిర్వహించాలి..**
: జగనన్న కాలనీ పేరిట ఊళ్లకు ఊళ్లు నిర్మిస్తున్నామని ఊదరగొట్టిన మాజీ మంత్రి విడదల రజిని భూములను ప్రైవేట్ వ్యక్తులు, రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేసి గత ప్రభుత్వానికి మాత్రం మార్కెట్ కంటే రెండింతల అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని వెల్లడించారు. చిలకలూరిపేట పసుమర్రు రైతులు అప్పట్లో మాజీమంత్రి రజినికి ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారని, . పసుమర్రు శివారు గ్రామం గుదేవారిపాలెం రైతులు కూడా మాజీమంత్రి అనుచరులు చేసిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు . తమను భయభ్రాంతులకు గురిచేసి రూ. 2.20 కోట్లు బలవంతంగా వసూలు చేశారని యడ్లపాడు స్టోన్ క్రషర్స్ బాధితులు ఫిర్యాదు జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి కి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో విడదల రజిని, అనుచరుల అక్రమ వసూళ్లపై విచారణ నిర్వహించాలని బాలాజి కోరారు.

# శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 106వ ఆరాధన ఉత్సవాలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ అక్టోబర్ 1:**
మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రీ షిర్డి సాయిబాబా ఆలయంలో ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు 106వ ఆరాధనోత్సవాలు జరుగుతాయని శ్రీ సాయిబాబా మందిర కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజులపాటు జరిగే ఈ ఆరాధనోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి స్వామి వారికి అభిషేకాలు,పూజలు, సాయంత్రం అష్టోత్తర నామ పూజలు,బాబా వారి చాలీసా, సంకీర్తనలు మహిళలచే నిర్వహించబడతాయని తెలిపారు.ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారికి పంచ హారతులు,రాత్రి పల్లకి సేవ,ఉయల సేవ, పవళింపు సేవ జరుగుతాయన్నారు. 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు సాయిబాబా వారి తాత్కాలిక సమాధి ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు.షిర్డి లో సాయిబాబా వారి సమాధి చూసినంత అనుభూతి ఈ ప్రదేశంలో కలుగు తుందన్నారు. అనంతరం జ్యోతులు వెలిగించబడతాయని, ఆ సమయం నుండి మరునాడు ఉదయం 6 గంటల వరకు ఓం సాయి శ్రీ సాయి జయ జయ జయ సాయి అను నామ జపంతో అర్ధ ఏకాహంనిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.13వ తేదీ మధ్యాహ్నం ఆలయంలో నారాయణ సేవ అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. స్వామి వారికి అభిషేకాలు,పూజలు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ బృందం జరుపబడతాయన్నారు.దేవాలయంలో జరిగే ఆరాధనో త్సవాలకు ప్రతి ఒక్కరు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# అంగరంగ వైభవంగా నిస్వార్థ ప్రజా నేత యడం బాలాజీ జన్మదిన వేడుకలు

**రక్తదాన శిబిరానికి దాతల నుండి విశేష స్పందన -పలు సామాజిక సేవా కార్య క్రమాల నిర్వహణ**




**చీరాల, అక్టోబర్ 01, పెన్ పవర్**
నిస్వార్థ రాజకీయ నేత, ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత, సినీ రంగ ప్రముఖు లు, యడం చిన రోశయ్య ఫౌం డేషన్ వ్యవస్థాపకులు, వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్ చార్జి యడం బాలాజీ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవం గా, అత్యంత ఘనంగా, పండు గవాతావరణంలా నిర్వహించా రు.యడం చినరోశయ్య ఫౌండే షన్ ప్రతినిధులు, యడం బా లాజీ యువసేన సభ్యులు, వై సిపి నాయకులు, అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో, భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పె ట్టారు. భారీ బాణసంచా కాలు స్తూ, స్వీట్లు పంచి పెడుతూ, బాలాజీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, యడం చిన రోశయ్య ఫౌండేషన్ ద్వారా, రాజకీయాలకతీతంగా, చీరాల ప్రజల సంక్షేమం కోసం, కరోనా మహమ్మారిప్రబలిన సమయం లో, తొలిసారి నెల్లూరు ఆనంద య్య మందు, పంపిణీ చేసిన గొప్ప గుణం యడం బాలాజీ దని అన్నారు. అంతేకాకుండా ఆక్సిజన్ కోసం, ఇబ్బంది పడు తున్న వారికి, ఉచితంగా ఆక్సి జన్ కాన్సెంట్రేటర్లను అందజేసి ఆదుకోవటమే కాకుండా, అన్న దానాలు, వస్త్ర దానాలు వంటి పలు సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహించడం అభినం దనీయమన్నారు. యడం బా లాజీ జన్మదినోత్సవాన్ని పుర స్కరించుకొని, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ప్రతి ఏడాది లా,నిర్వహించిన స్వచ్ఛంద రక్త దాన శిబిరానికి, దాతల నుండి విశేష స్పందన లభించింది.రక్త దాతలను అభినందించి, వారి కి ప్రశంసా పత్రాలను అందజే శారు. ఆయా కార్యక్రమాలలో యడం చిన రోశయ్య ఫౌండేష న్ వైస్ చైర్మన్ గోపాలం లక్ష్మీ దీపక్, ప్రతినిధులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొరబండ సురేష్, ప్రముఖ ఆర్యవైశ్య యువ నేత గుర్రం అనిల్ కు మార్, యడం బాలాజీ యువ సేన సభ్యులు గట్టు సాయి, ఫౌండేషన్ ప్రతినిధులు, యువ సేన సభ్యులు, చీరాల, పర్చూ రు నియోజకవర్గాల వైసిపి నా యకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న రూరల్ ఎస్ ఐ జి. అనిల్ కుమార్





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30 :**
మండలం పసుమర్రు గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల్లో 13 మంది వ్యక్తులు డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతుండగా వారిని చిలకలూరిపేట రూరల్ ఎస్సై జి. అనిల్ కుమార్ కి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ మరియు సిబ్బంది కలిసి వారిని పట్టుకుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 7400/ు సీజ్ చేసి చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వద్ద హాజరు పరచగా ఒక్కొక్కరికి 300/- రూపాయలు జరిమానా విధించడం జరిగినదనీ తెలిపారు .

## ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 01**
పింఛను తీసుకుంటున్న అందరూ ఆనందంగా ఉన్నారంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపేనని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అన్నారు,మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనలతో పట్టణంలోని 13,14,వార్డులలో మంగళవారం వృద్ధులు, దివ్యాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ప్రతినెల మొదటి తేదీ క్రమం తప్పకుండా లబ్ధి దారుల ఇళ్ల వద్ద నే సచివాలయం సిబ్బంది ద్వారా ప్రభుత్వం పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు.తెల్లవారు ఝామున 5 గంటల నుంచి ప్రారంభమైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 9 గంటలకల్లా 60 శాతం పూర్తి చేసుకోవడం చంద్రబాబు నాయుడు పాలన దక్షతకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పత్తి శ్రీహరిబాబు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురుకొండా మల్లిబాబు. క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా. వార్డు నాయకులు అబ్దుల్ రహీం, బషిరూన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్ర మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎరిక్షన్ బాబు





**పెన్ పవర్ త్రిపురాంతకం అక్టోబర్ 01**
త్రిపురాంతకం మండలం లో దేశంలోనే శాక్తేయ యుగాల నాడు స్వయంభూగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి దసరా శరన్నవరాత్రులు మహోత్సవ సందర్భంగా ఈనెల మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టను మంగళవారం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆలయ ప్రధాన అర్చకులు అధికార పార్టీ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి. ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వ నారాయణ శర్మ ధూపాటి ప్రసాద్ శర్మ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి ఆళ్ళ నాసర రెడ్డి దేవినేని చలమయ్య దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు లక్ష్మణ్ చౌదరి మరియు పలు మండలాల అధికార పార్టీ నాయకులు ఈ పత్రిక ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## మితిమీరి ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు పోలీసుల హెచ్చరిక...



**దర్శి పెన్ పవర్ అక్టోబర్ 1 :**
అతివేగం ప్రమాదకరం...ప్రయాణీకులకు ఇబ్బంది కలిగేలా, మితిమీరి వాహనాలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్...ప్రకాశం జిల్లా దర్శిలో ఓవర్ లోడ్ తో ప్రయాణికులను తీసుకెళ్తున్న ఆటో డ్రైవర్లకు దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై రామారావు, దర్శి ఎస్ఐ ఎం మురళి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఇంధులో భాగంగా దర్శి సిఐ వై రామారావు ఆటో డ్రైవర్లకు కొన్ని హెచ్చరికలు జారీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల అటో డ్రైవర్లు కొంతమంది వారి ఇష్టానుసారంగా మితిమీరి ప్రవర్తించడం ఆందోళనభరితంగా మారింది. డ్రైవర్ సీటుకు పక్కన ప్రయాణికులను ఎక్కించుకోవడం, అలాగే ఆటోకు వెనుక భాగంలో డోర్ తెరిచి ఆ డోర్ మీద ప్రయాణికులను ఎక్కించుకోవడం చేస్తుంటారో వారి వలననే అధికంగా ప్రమాదాలు జరుకుతున్నాయని వై.రామారావు వెల్లడించారు. మద్యం సేవించి మితిమీరిన వేగంతో వాహనం నడుపుట వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని తేలిపారు. ఓవర్ లోడింగ్ తో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తూ ఉన్నట్లైతే, కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రమాదం అనేది నిర్లక్ష్యంగా మరియు అజాగ్రత్తగా ఉండటం వలననే జరుగుతుంది. కావున ప్రమాదాల నివారణకు అందరూ సహకరించ గలరని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. అందుకే అన్నారు పెద్దలు అతివేగం ప్రమాదకరం అని.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడా


### పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక



**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 1**
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న బి.నాగరాజు 8.వ.తరగతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విలు విద్య క్రీడా పోటీల్లో ప్రాతినిథ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచి ... రాష్ట్ర స్థాయి "ఆర్చరీ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ .వి. నారాయణరెడ్డి , మరియు ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ హెచ్ . రామా నాయక్ తెలిపారు. ఈ జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమం గత నెల సెప్టెంబర్ 29 వ. తేదిన ఆదివారం ఒంగోలు "సమావేశం ఉన్నత పాఠశాల" క్రీడా ప్రాంగణం నందు విలువిద్యల ప్రతిభను బట్టి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి వేదిక రాష్ట్ర స్థాయి "విలు విద్య ఛాంపియన్షిప్" పోటీలు ఈ నెల అక్టోబర్ 2.వ. వారంలో పార్వతీపురం మన్యం జిల్లా నందు ఆర్చరీ క్రీడా పోటీల్లో నాగరాజు ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందనల వెల్లువ జిల్లా స్థాయి ఆర్చరీ క్రీడా పోటీల్లో అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి, బి. నాగరాజు ను మరియు రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడా పోటీలకు తీర్చి దిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ , హెచ్ . రామా నాయక్ , యోగా మాస్టర్స్ ఎ. మహేశ్వర్ రెడ్డి , యం.ప్రేమ్చంద్ , యం. గోపి రెడ్డి లను ... పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.వి. నారాయణరెడ్డి , స్టాఫ్ సెక్రటరీ వి. నాగమూర్తి , సీనియర్ ఉపాధ్యాయులు విజయ మాణిక్యం అనసూయ దేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్, వెంకట శివ కుమారి, చంద్రమౌళి , శిరీష రాణి, ఆంజనేయులు, ఆవులయ్య , లక్ష్మీనారాయణ మరియు ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు.

## 2 వ తేదీన ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు మొదటి గ్రామసభలు.

**2025 -26 ఆర్థిక సంవత్సరానికి పనులు గుర్తింపు.**
**ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొని పనుల గుర్తింపు సూచన సలహాలు ఇవ్వాలి.**
**కొమరోలు ఏపిఓ మహాలక్ష్మి దేవి.**



**కొమరోలు, పెన్ పవర్ అక్టోబర్ 1**
కొమరోలు మండలంలో 2025 -26 ఆర్థిక సంవత్సరంలో చేపట్ట నున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపుకై ఈనెల రెండవ తేదీన గాంధీ జయంతి సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో మొదటి గ్రామ సభలను నిర్వహించనున్నామని కొమరోలు ఏపిఓ ఆర్ మహాలక్ష్మి దేవి తెలిపారు. ప్రజలు రైతుల సౌకర్యార్థం అవసరమైన పనులను గుర్తించేందుకు గ్రామ సభలు ఎంతగానో దోహదపడతాయని, అందువల్ల ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామ సభలో పాల్గొని పనుల గుర్తింపుకై తమ సూచనలు సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు. కొమరోలు మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో నిర్వహించే గ్రామ సభలకు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు అధ్యక్షత వహిస్తారని ఆమె తెలిపారు.

# నేటి విద్యార్థులే భావి భారత శాస్త్రవేత్తలు

**విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి -గొప్ప శాస్త్రవేత్తలు కావాలనే ఆశయాన్ని పెంపొందించుకోవాలి.**
**పోటీ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు -కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.**
**కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ -విజేతలకు బహుమతులు అందజేత -జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక.**

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 1**
నేటి విద్యార్థులే భావిభారత శాస్త్రవేత్తలని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ సైన్స్ సంబరాలు లో భాగంగా మంగళవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. గత నెల 25వ తేదీన పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించగా ,ఆ పోటీలలో విజేతలై న విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మంగళవారం నిర్వహించిన మండల స్థాయి పోటీలలో పాల్గొన్న పలు పాఠశాలల విజేతలకు చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ప్రభుత్వం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కాశయ్య అధ్యక్షత వహించగా ,ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ,జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అల్లినగరం లోని ఎంవీఎస్ అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా వారు టాలెంట్ టెస్ట్ పోటీలో ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. జిల్లా జన విజ్ఞాన వేదిక కార్యదర్శి ఏ విశ్వరూప చారి ,ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులు, అశ్విని కుమార్, జనవిజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి బి ఈశ్వర్ కుమార్ ,సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల కుమార్ ,రహమత్ బాషా తదితరులు పరీక్షలను పర్యవేక్షించారు. ఆ సందర్భంగా ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం



మాట్లాడుతూ నేటి విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలని, అందువల్ల విద్యార్థులు కూడా గొప్ప శాస్త్రవేత్తలు కావాలని ఆశయంతో ముందుకు సాగాలన్నారు. పోటీ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలని అందువల్ల అన్ని రకాల పోటీ పరీక్షలు విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాశయ్య మాట్లాడుతూ, విద్యార్థులందరూ శాస్త్రీయ వైఖరులను పెంపొందించుకోవాలని, భావి శాస్త్రవేత్తలు కావాలని ఆకాంక్ష పదులపర్చుకోవాలని కోరారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను, దురాచారాలను నిర్మూలించేందుకు విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నడుం బిగించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి విశ్వరూప చారి మాట్లాడుతూ పాఠశాల మండల స్థాయిలో టాలెంట్ పోటీలను



నిర్వహించామని ,జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే మండల స్థాయి విజేతలు తమ ప్రతిభ కనపరచి జిల్లా రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచి కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టాలని కోరారు. మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఫలితాలను ప్రకటించగా ప్రైవేట్ ఉన్నత పాఠశాల విభాగంలో కొమరోలు లోని సర్వైట్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు కే హర్షిత, ఎస్ ప్రవీణ్ ,బి పవన్ విజేతలుగా నిలువగా ,ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల విభాగంలో కొమరోలు లోని ఎస్బిఎన్ఆర్ఎమ్ హై స్కూల్ విద్యార్థులు ఎస్కే జాస్మిన్ ,పి గురు అలేఖ్య ,ఎం హనుమ సుబ్రహ్మణ్యం విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు .విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందించి అభినందించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి

**మండలంలో 97.5 శాతం పంపిణీ -నిరంతర పర్యవేక్షణ చేసిన ఎంపీడీఓ.**





**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 01:**
మండలం పరిధిలోని చేవూరు, తెట్టు, పోట్లూరు గ్రామాల్లో మరియు మండల కేంద్రమైన గుడ్లూరులో జరుగుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి పాల్గొని, తనే స్వయంగా పింఛన్లను అందచేసి, పంపిణీ తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలోని పదహారు సచివాలయాల పరిధిలో ఉన్న 24 పంచాయితీలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం ముమ్మరంగా కొనసాగింది. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పంపిణీని వేగవంతం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనితో ఈ నెల 1వ తేదీన ప్రభుత్వం నిర్ణయించినట్టుగానే తెల్లవారుజామున నుండే పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగింది. సచివాలయ సిబ్బంది, అధికారులు తదితరులు ఇంటింటికి తిరిగి అవ్వతాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలు తదితరులకు వివిధ రకాల పింఛన్లను పంపిణీ చేశారు. తొలిరోజు వరకు మండలం పరిధిలో మొత్తం 97.5 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా పాల్గొన్నారు. మిగిలిన పింఛనుదారులు కొందరు ఊర్లకు వెళ్లి ఆయా గ్రామాలలో లేకపోవడం, కొందరు ఆరోగ్య సమస్యల నిమిత్తం వేరే ప్రాంతాలలో హాస్పిటల్స్ కు వెళ్లి ఉండటం, ఊర్లకు వెళ్లిఉండటం తదితర కారణాల వలన, అటువంటి వారికి తొలిరోజు పంపిణీ చేయలేక పోవడం జరిగినదని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## ఇసుక సరఫరాను సులబతరం చేయాలి




**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 1**
ఉచిత ఇసుక విధానాన్ని అమలు పరచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు షేక్ పీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం ముందు ఉచితంగా సరఫరా చేయాలని ధర్నా చేశారు. గత ప్రభుత్వములో ఇసుక కొరత వలన నిర్మాణ వ్యవస్త నిలిచిపోయినదన్నారు. పర్యవసానంగా మాకు పనులు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక ఉచితంగా ఇస్తామన్నారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులందరూ సంతోషించారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో టన్నుకు సుమారుగా రూ.2 వేలు పడుతుందని అన్నారు. కాబట్టి ఇసుక సరఫరాను సులభతరం చేయాలని ఆయన కోరారు. స్టాకు పొయింట్లు లేకుండా నేరుగా రీచ్ లోనే లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాహనము కాకుండా సొంత వాహనాలకు సరఫరా చేసే విధానం కావాలన్నారు. వాహనానికి ఎంత కెపాసిటీ ఉంటే అంత నింపాలన్నారు. మా వాహనము ఇచ్చిన వెంటనే అలసత్వం లేకుండా లోడింగ్ చేయాలన్నారు. 10 టైర్ల లారీకి 20 టన్నులు, 12 టైర్ల లారీకి 25 టన్నులు, 14 టైర్ల లారీకి 30 టన్నులు లోడింగ్ జరిగే వెసులుబాటు కల్పించాలన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, భవనిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య, సెక్రటరీ అన్వర్ భాష, ట్రెజరీ జానీ భాష, ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ





**వేటపాలెం , పెన్ పవర్ , అక్టోబర్ 1**
వేటపాలెం మండల స్థాయిలో "చెకుముకి" టాలెంట్ టెస్ట్ జరిగింది. ముందుగా దేశాయిపేట జి.ప. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు బి . విజయలక్ష్మి,మండలంలోని ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు "చెకుముకి" పరీక్షా పత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ పోటీలలో వేటపాలెం మండలం లోని మొత్తం 8 ఉన్నత పాఠశాలలయిన పందిళ్లపల్లి,వేటపాలెం గర్ల్స్, బి.బి. హెచ్, అక్కాయపాలెం, అడివీధిపాలెం, కొత్తపేట హైస్కూలు, కొత్తపేట లోని బి.ఆర్. కె. పాఠశాల పాల్గొన్నాయి.
**విజేతలు :** ఈ పోటీలలో కొత్తపేట లోని బి. ఆర్. కె. హైస్కూలు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, పందిళ్లపల్లి హైస్కూలు విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని పొందగా, వేటపాలెం లోని బి. బి. హెచ్. విద్యార్థులు తృతీయ స్థానాన్ని పొందారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాన్ని పొందిన వారికి సర్టిఫికెట్లు బహూకరించారు. వచ్చే నెల అక్టోబర్ 27న జరిగే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాన్ని పొందిన విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జి.ప.హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, మాల్యాద్రి, బుద్ధి.మోహనరావు, మెడబలిమి. డేవిడ్, హై మారావు ఇంకా మండలంలోని ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ ఆకుపాటి నియమకం

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 1**
అందరిలాగే ప్రజాస్వామ్యంలో ప్రజలచేత ఎన్నిక కాబడిన ఎంపీటీసీ లను ప్రజా ప్రతినిధులుగా గుర్తించాలని ప్రకాశంజిల్లా ఎంపిటిసిల చైతన్య సదస్సు లో పలువురు ఎంపిటిసిలు ప్రభుత్వాన్ని మొర పెట్టుకున్నారు.సోమవారం ఒంగోలులో స్థానిక మల్లయ్యాలింగం భవన్ లో నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జి. వీర భద్రా చారి అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది.సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ ల హక్కులు,భాద్యతలు,విధులు,నిధులు అధికారాల కై ఎంపిటిసిలు అందరూ సంఘటితమై ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్నారు.ఎంపీటీసీ లుగా నెగ్గి మూడేళ్లైనా గ్రామాల్లో ఒక్క ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. రానున్న రెండేళ్లలో నైనా ఎంపిటిసిలు గా ప్రాధాన్యత పొందేందుకు సంఘటితంగా ప్రభుత్వం తో హక్కుల కోసం పోరాడాలని వీర భద్రా చారి పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎంపీటీసీ సంఘం నకు అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పామూరు ఎంపీటీసీ (రెండవ ప్రాదేశికం)డాక్టర్ ఆకుపాటి వెంకటేశ్వర్లు ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ప్రధాన కార్యదర్శి గా కొత్తపట్నం ఎంపీటీసీ ఆర్.వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అర్ధవీడు మండలం యాచారం ఎంపీటీసీ,మాజీ ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్,ఉపాధ్యక్షులుగా మద్దిపాడు మండలం లింగం గుంట ఎంపీటీసీ మన్నం క్రిష్ణ కిషోర్,పమిడి నాగేశ్వరరావు,కార్యదర్శి గా అల్లూరు ఎంపీటీసీ శాంతారావు, కార్యవర్గ సభ్యులుగా ఎం.చిన్న పుల్లమ్మ,రాఘవరెడ్డి,నాగ భూషణం లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఇచ్చిన ఈ బాధ్యతను నా శాయశక్తులా ఎంపీటీసీ ల ప్రయోజనాలు కాపాడతానని అన్నారు.ప్రధాన కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పంది స్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు జిల్లాలో మండల సంఘాలు ఏర్పాటు చేసుకొని జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## ఐతా రవీంద్ర నాథ్ కుటుంబ సభ్యుల సేవాదృక్పథం ప్రశంసనీయం

**పాఠశాలకు స్టీలు బల్లలు,**
**బీరువా బహుకరించడం అభినందనీయం.**



**వేటపాలెం, అక్టోబర్ 01,పెన్ పవర్**
చీరాల క్షీరపురి లయ న్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, ల యన్ ఐతారవీంద్రనాథ్ కుటుం బసభ్యుల సేవాదృక్పధం ప్రశం స నీయమని, పాఠశాలకు స్టీల్ బల్లలు, బీరువా బహుకరించ డం అభినందనీయమని,వేట పాలెం మండలం, అక్కాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు భవనం బద్రిరెడ్డి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు భవనం బద్రిరెడ్డి అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో, చీరా ల క్షీరపురి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ ఐతా రవీం ద్రనాథ్,వారి తనయుడు శ్రీ రా మకృష్ణ, పాఠశాలవిద్యార్థుల కు, మధ్యాహ్న భోజన సౌకర్యా ర్థం రెండు స్టీలు బల్లలు, పాఠ శాల రికార్డులను భద్రపరచు ని మిత్తం, ఒక ఇనుప బీరువాను బహుకరించారు. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయులు బద్రి రెడ్డి మాట్లాడుతూ, రవీంద్రనా ధ్ కుటుంబసభ్యుల దాతృత్వా న్ని అభినందిస్తూ, దాతలు ఇ చ్చిన ప్రతి వస్తువును, జాగ్రత్త గా వినియోగించుకోవాలని, వి ద్యార్థులకు పిలుపు నిచ్చారు. దాత రవీంద్ర నాథ్ తో కలసి, లయన్స్ క్లబ్ ఆఫ్ చీరాల క్షీర పురిలో, 2013-14 సెక్రటరీ గా పనిచేయడం, ఆ సమయంలో క్లబ్ కి 14 అవార్డులు, వ్యక్తి గతంగా "అవుట్ స్టాండింగ్ బెస్ట్ సెక్రటరీ" అవార్డును తాను పొందిన ఆ మధుర జ్ఞాపకాల ను బద్రి రెడ్డి గుర్తు చేసుకున్నా రు.బద్రిరెడ్డి తో ఆనాటి నుండి, ఉన్న ఆ చనువుతోనే, ఈ పాఠ శాలకు బల్లలు, బీరువా ఇవ్వ డం చాలా ఆనందంగా ఉంద ని,దాత రవీంద్రనాథ్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయ రావు, శ్రీనివాసుల రెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం, విద్యార్థు లు పాల్గొన్నారు.

# గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

## - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**పెన్ పవర్, అక్టోబర్ 1, అద్దంకి**

ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన జే పంగలూరులో మంగళవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. స్థానికంగా ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మంత్రి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అన్నారు. ప్రతీ నెల సరిగ్గా ఒకటో తారీఖున పింఛన్లను ప్రతీ లబ్ధిదారునికి ఇంటికెళ్లి అందజేస్తున్నామని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీని అడ్డం పెట్టుకుని వైసీపీ నాయకులు రాజకీయ లబ్ధి పొందాలని చూశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. పింఛన్ పంపిణీ పేరుతో వృద్ధులను



సచివాలయాల చుట్టూ తిప్పి వారి ప్రాణాలు తీశారని ఆరోపించారు. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కేవలం సచివాలయ సిబ్బంది ద్వారా ఒక్కరోజులోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గా ఉండి జగన్ రెడ్డి పింఛన్ వెయ్యి రూపాయిలు పెంచాలంటే ఐదేళ్లు పట్టిందని, అదే చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే వెయ్యి రూపాయిలు పెంచి లబ్ధిదారులకు అందించారని గుర్తు చేశారు. పింఛను పంపిణీ కార్యక్రమం అనంతరం జే పంగలూరు లోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . స్థానికంగా ఉండే సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు . స్థానికంగా ఉన్న ఓ కాలనీ లో నిధులు లేక సిమెంట్ రోడ్డు ఆగిపోయిందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే 30 లక్షలు రూపాయలు మంజూరు చేశారు. కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీయంఎస్ఆర్ నిధులు ద్వారా త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి రవికుమార్ హామీ ఇచ్చారు. పీఎం కుసుమ్ పథకం పై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. ఈ పథకాన్ని గ్రామాల్లోని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందనున్నట్లు తెలిపారు. వ్యవసాయేతర భూముల్లో సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి దాని మూడు నుంచి 5 మెగా వాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్ ను వ్యవసాయ కనెక్షన్లకు ఉపయోగించి, అనంతరం స్థానికంగా ఉండే సబ్ స్టేషన్ ద్వారా గ్రిడ్ కు కనెక్ట్ చేసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు . దీనితో పాటు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని మంత్రి గొట్టిపాటి తెలిపారు. వీటి ద్వారా కూడా 3కేవీ విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా భవిష్యత్తు అవసరాలు తీర్చుకోవచ్చని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండల అధికారులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోసం గ్రామ సభలు

**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 1**



ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టే పనులను గుర్తించేందుకు అక్టోబర్ 2వ తేదీ పుల్లల చెరువు మండలంలో ప్రతీ గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఒ ప్రకటనలో ఏపీఓ శ్రీనివాస్ రెడ్డీ తెలిపారు. మంగళవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఓ మాట్లాడుతూ చెరువులలో పూడికతీత పనులు,దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా ప్రజల అభిప్రాయాలను, స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని వాస్తవ ప్రణాళికలు రూపొందించాలన్నారు. రైతులకు అవగాహన కల్పించి పోలలో నీటి కుంటలు, పంటకాలువ, చెక్ డ్యామ్, ఫారం ఫండ్ పనుల గుర్తింపుతో పాటు లేబర్ బడ్జెట్ రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గ్రామాలలో యే ఏ పనులు అవసరమో ఆ గ్రామ నాయకులు,గ్రామప్రజలు గ్రామ సభలకు హాజరై పనులను గుర్తించుకోవాలని ఆయన సూచించారు.

## సెయింట్ ఆన్స్ ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో పర్యావరణంపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం అనే అంశంపై వ్యాస రచన పోటీలు




**చీరాల, అక్టోబర్ 01,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, కళాశాల జాతీ య సేవా విభాగం(యన్.య స్.యస్) వారి ఆధ్వర్యంలో, పర్యావరణంపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం అనే అంశం పై, వ్యాస రచన పోటీలను నిర్వహించిన ట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు తెలిపారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా, తమ కళాశాల యన్.యస్.యస్ విభాగం వారి ఆధ్వర్యంలో, విద్యార్థులకు పర్యావరణంపై, ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం అనే అంశంపై, వ్యాస రచన పోటీల ను నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజ సేవా కార్యక్రమాలలో, భాగస్వామి అయ్యే విధంగా, పర్యావరణ పరిరక్షణ పై, చైత న్యం కలిగించే కార్యక్రమంలో భాగంగా, వ్యాస రచన పోటీల ను నిర్వహించినట్లు తెలిపారు. వ్యాస రచన పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు, బహు మతులను అంద జేసినట్లు, యన్.యస్.యస్. విభాగం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దివి జ్యోతి స్వరూప్ తెలిపారు.

## ఉదయం 6గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ

**చీరాల, అక్టోబర్ 01,పెన్ పవర్**

తెలుగుదేశం పార్టీ అధి నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నా యుడు ఆదేశానుసారం, చీరా ల నియోజకవర్గ శాసనసభ్యు లు మద్దులూరి మాలకొండ య్య ఆదేశాల మేరకు, చీరాల నియోజకవర్గ పరిధిలో, అక్టో బర్ ఒకటో తేది మంగళవారం ఉదయం 6 గంటలకే , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చం ద్ర బాబు నాయుడుకి, చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దు లూరి మాల కొండయ్య కి, లబ్ధి దారులు ధన్యవాదాలుతెలియ జేశారు. పేరాల, ఇతర పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో, తెలుగు దేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు, చీరాల మం డల అధ్యక్షులు గంజి పురు షోత్తం, మైనార్టీ నాయకులు యాసీన్, మొహిద్దిన్, లాలా అహ్మద్ తదితర టిడిపి, బిజె పి,జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తోంది కార్యక్రమం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 1**

మండలం లోని కటాకనిపల్లి, రాంమ చంద్రకోట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను సందర్శించి రైతులతో వేప గింజల కాషాయం తయారు చేపించడం జరిగింది. అలాగే మిరప పంటలో తామర పురుగు నివారణకు వేప గింజల కాషాయం పిచికారీ చేయాలనీ, పసుపు పచ్చని జిగురు అట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో రామ చంద్ర కోట గ్రామ సర్పంచ్ దర్శనం. యోహాను, గ్రామ కన్వీనర్ మునగంటి. సుబ్బారాయుడు , ఏపీ సిఎన్ఎఫ్ కటాకనిపల్లి, రామచంద్ర కోట యూనిట్ పరిధిలో ని సిబ్బంది, గ్రామ ఉద్యన సహాయకులు డి. శ్వేతా, పశు సంవర్ధక శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## విజ్ఞాన ఫలాలు అందరికీ అందాలి


**పలమనేరు అక్టోబరు 01, (పెన్ పవర్):**

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పలమనేరు డివిజన్ లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సంబరాలు 2024 పరీక్షను పట్టణంలోని ప్రభుత్వబాలికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు గిరిధరమూర్తి మాట్లాడుతూ..సైన్స్ ఫలాలు అందరికీ అందాలన్నారు. డివిజన్ స్థాయిలో 40 టీములకు సంబంధించి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారని జిల్లా ట్రెజరర్ సుదర్శనాచారి తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పిసి.బాబు, గౌరవాధ్యక్షులు శ్రీపురం సీతారామయ్య,ఉపాధ్యాయులు మునియప్ప మొదలియార్, విజయ్ కుమార్, వాసు,పురుషోత్తం, అరుణ,ప్రకాష్,దేవకుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.కాగా జిల్లా స్థాయికి ప్రభుత్వ పాఠశాలల నుండి గంగవరం మండలం జి.ఎల్.ఎస్.ఫారమ్ అరవింద్,మిస్బా,




హైందవి,గంగవరం యూనివర్సల్ పాఠశాలకు చెందిన లిఖిత, హేజిత, మోక్షి త,పలమనేరు బాలికోన్నత పాఠశాలకు చెందిన అక్షర,హుమేర, భావన, పలమనేరు ఓ.ఎల్.ఎల్.యు.పి.పాఠశాలకు చెందిన బుష్ప, రిహాన్, నయుమా విద్యార్థులు పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు.

## ప్రమాదాన్ని సైతం లెక్కచేయని పంచాయితీ కార్యదర్శి



**పెన్ పవర్ తర్లుపాడు , అక్టోబర్ 1**

మార్కాపురం మండలము లోని ఆ పంచాయితీ కార్యదర్శి సేవలు భేష్ ఫించన్ పంపిణి చేసి ఆసుపత్రి లో ఆపరేషన్ చేయించుకున్న ఆ పంచాయితీ కార్యదర్శి మార్కాపురం మండలం నాయుడు పల్లి లో పంచాయితీ కార్యదర్శి గా పనిచేస్తునటువంటి షేక్ ఖాసీం సోమవారం నాడు రాత్రి తర్లుపాడు ఎంపిడివో ఎస్. నరసింహులు పదవి విరమణ పోందటము తో ఆయనకు శుభాకాంక్షలు తెలిపీ ఆయన స్వగ్రామము తర్లుపాడు కు తిరుగు ప్రయాణమయ్యారు. అయితే పట్టణము లోని స్థానిక అల్లూరి పోలేరమ్మ గుడి సమీపము లో ఒక్కసారిగా అడవి పంది రావడం తో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. దీనితో ఆయన ప్రక్క టెముకలు,కుడి భుజం వద్ద ఎముక విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే మంగళవారం నాడు ఫించన్ పంపిణీ లో ఎటువంటి అంతరాయము ఏర్పడకూడదని ఫించన్ పంపిణి చేసి మార్కాపురం పట్టణము లోని స్థానిక సిమ్స్ హాస్పిటల్ నందు సాయంత్రం ఆపరేషన్ చేయించుకున్నారు.తీవ్ర గాయాలైన కానీ విధినిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం చూపకుండా పెన్షన్ పంపిణీ చేసిన ఖాసీం ను పలువురు ప్రశంశిస్తున్నారు.

## వైసీపీ నాయకులు షేక్ ఖాజా మొద్దీన్(ఖాజా)ని పరామర్శించిన దద్దాల

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 1**

ఇటీవల ప్రమాదవశాత్తు జారీ పడి కాలు ఆపరేషన్ చేయించుకున్న వైసీపీ నాయకులు షేక్ ఖాజా మొద్దీన్ ను కనిగిరి నియోజవర్గ వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ త్వరగా ఖాజా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, కౌన్సిలర్ పులి శ్రీనివాస రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, గోబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్లో ముందస్తు దసరా వేడుకలు

సాంప్రదాయ దుస్తులలో హాజరైన విద్యార్థులు.

దసరా పర్వదిన ప్రాముఖ్యత ను వివరిస్తూ విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, నాటికలు, వాసవి మాత వేషధారణలు.

దసరా పర్వదిన ప్రాముఖ్యతను వివరించిన పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి.




**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్1**

కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో మంగళవారం ముందస్తు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. విద్యార్థులు దసరా వేడుకల ప్రాముఖ్యతను వివరిస్తూ నృత్యాలు ,నాటికలు, వాసవి మాత అలంకరణ తో ఆకట్టుకున్నారు. ఆ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి, ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బంధుగుల రేవతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా దసరా పర్వదిన ప్రాముఖ్యత ,వేడుకల గురించి రెస్పాండ్ నారాయణరెడ్డి వివరించారు. వాసవి మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వాసవి మాత వేషధారణ, విద్యార్థులు నటించిన నాటికలు, నృత్యాలను అభినందించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో దసరా ఉత్సవాలు..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 01**


స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు గల శ్రీచైతన్య పాఠశాల నందు "దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేష్ పాల్గొన్నారు. ఈ దసరా ఉత్సవంలో దుర్గామాతా ప్రతిమకు, జ్యోతి ప్రజ్వలను వెలిగించారు. తరువాత వివిధ రకాల పిండి వంటలతో. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ బి. మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జరుపుకునే గొప్ప పండుగ దసరా" అని, ఈ దసరా పండుగ గొప్పదనాన్ని వివరించారు తదుపరి ఈ కార్యక్రమంలో పిల్లలు నిర్వహించిన వివిధ రకాల వేషధారణ, నృత్యప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి .ఎమ్. డా " అంజయ్య, అర్ ఐ అప్పాజీ , కోఆర్డినేటర్ కే శ్రీనివాసరావు , ఏ ఓ కోటి, వైస్ ప్రిన్సిపల్ పి. కాశీ విశ్వనాథ్, జీన్షబ్బీర్గా , సి బ్యాచ్ ఇన్చార్జి పి .కార్తీక్ , ప్రైమరీ ఇన్చార్జి కోటేశ్వరరావు, ప్రీ ప్రైమరీఇన్చార్జి . రాధిక మేడమ్, సహా ఉపాధ్యాయ, ఉపాధ్యా యేతర సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 1**

కొనకనమిట్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి ఒక ప్రకటనలో తెలియచేశారు. మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-2026 ఆర్థిక సంవత్సరం నందు చేపట్టవలసిన పనుల ప్రణాళిక తయారు చేయుటకు మండలంలోని 26 పంచాయితీలలో బుధవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి తెలియచేశారు.గ్రామ పంచాయితీలలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించాలని,గ్రామ సభకు ప్రజా ప్రతినిధులు,వెలుగు విఓఏలు,ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొనాలని సూచించారు. అలాగే గ్రామంలో గ్రామ పెద్దలు,గ్రామస్థులకు ముందస్తు సమాచారం తెలియచేసి గ్రామ సభలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకొని గ్రామ సభలు విజయవంతం చెయ్యాలని తెలియచేసారు.

## మానవత్వం చాటుకుంటున్న డిజిటల్ అసిస్టెంట్ రాకేష్



**పలమనేరు అక్టోబరు 01, (పెన్ పవర్):**

గంగవరం మండలం మేలుమాయి గ్రామానికి చెందిన వాస్తవ్యులు కె.వెంకటమ్మ (కే.మార్కొండయ్య మాతృమూర్తి) అనారోగ్య కారణంగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా..మంగళవారం డిజిటల్ అసిస్టెంట్ రాకేష్ అక్కడికే వెళ్లి పెన్షన్ అందజేసారు. అదేవిధంగా ఆమెకు అటెండర్ గా ఉన్న ఎస్.కనకమ్మకు కూడా అక్కడే పెన్షన్ అందజేసి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. గతంలో కూడా రాకేష్ ఇలా ఎంతోమందికి తిరుపతి దాకా వెళ్లి పెన్షన్లు అందించడం జరిగింది..ఇలా మానవత్వాన్ని చాటుకున్న ఆయనను మేలుమాయి పంచాయితీ ప్రజలు పలువురు ప్రశంసించారు.

# 108 సిబ్బంది పనితీరు ప్రశంసనీయం

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ బాపట్ల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సి హెచ్.ప్రవీణ్ కుమార్**



**చీరాల, అక్టోబర్ 01,పెన్ పవర్**

108 అంబులెన్సు సేవలు, సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని, సిబ్బందిని, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ బాపట్ల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సి హెచ్.ప్రవీణ్ కుమార్ అభినందించారు. చీరాల ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న, ఇంకొల్లు, చినగంజాం అంబులెన్సు ను, జిల్లా కో – ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలిం చి, సిబ్బంది పనితీరుపై సంతృ ప్తి వ్యక్తం చేశారు. అంబులెన్సు లో ఉండే పరికరాల పనితీరు ను పరిశీలించి, కాల్ సెంటర్ నుండి, కాల్ వచ్చిన 20 నిమి షాల లోపు, పేషెంట్ వద్దకు చేరుకుని, ప్రి హాస్పిటల్ కేర్ ఇస్తూ, పేషెంట్ ను హాస్పిటల్ లో అడ్మిట్ చేయాలని, తదిత ర పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ బాలకృష్ణ, 108 సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా ముందస్తు దసరా సంబరాలు





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 1**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి ఆఫ్ లింగారెడ్డిపల్లిలో ముందస్తు దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యారాలు కె భ్రమరాంబ మాట్లాడుతూ పిల్లలలో సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పిల్లలలో అలవాటు చేసుకొని ఆచరించడం ఎంతో అవసరం అని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పట్నం నరసింహం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కె రంగారెడ్డి, గ్రామపెద్దలు కె వెంకటేశ్వరరెడ్డి, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మద్దతుగానమో నారాయణయా కార్యక్రమం

**బెస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 1:**

గిద్దలూరు నియోజక వర్గం బెస్తవారపేట గ్రామం లో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతుగా నమో నారాయణ భజన నిర్వహించారు. కార్యక్రమాన్ని తిరుమల లడ్డు అపవిత్రతకు ప్రాయశ్చిత్త దీక్ష గురించి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ఓం నమో నారాయణాయ కార్యక్రమం ఆర్కే నగర్ జంక్షన్ నుండి బేస్తవారిపేట బస్టాండ్ వరకు పవన్ కళ్యాణ్ బ్యానర్లు చేతబట్టి నమో నారాయణ అంటూ భజన చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముంతల మధు సుధనరెడ్డి, తాడిసెట్టి ప్రసాద్,చెట్టి చర్ల గ్రామ అధ్యక్షుడు మాచర్ల విశ్వనాథ్ రెడ్డి మండల నాయకులు ,బండ్లమూడి బాలీశ్వరావు, ఆకుల రమేశ్,దగ్గుపాటి భూపాల్,సంకుల వెంకటేశ్వర్లు,నాగేంద్ర,బీజేపీ నాయకులు నాగమల్లి సుధాకర్,ఉదయగిరి మల్లిఖార్జున,సందు నారాయణ కార్యకర్తలు మరియు భజన బృందం పాల్గొన్నారు.



# మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి





- స్వచ్ఛతాహి సేవలో 87 వార్డును ప్రథమ స్థానంలో ఉంచుదాం
- వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం

**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01:**మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సిద్ధార్థ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ముందుగా బాబా సాహిబ్ అంబేత్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మనం పారేసే వ్యర్థ పదార్థాలను మన బాధ్యతగా నిర్దేశించిన ప్రదేశాల్లో పారవేయాలని, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి రోగాలకు వ్యాపించవు అని అన్నారు. స్వచ్ఛతాహి సేవ లో మన వార్డును ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని కోరారు. ఇప్పటికే తిరుముల నగర్ రాష్ట్ర. మరియు జాతీయ స్థాయి అవార్డులు పొందారని , 87 వ వార్డు స్మార్ట్ వార్డు అవ్వాలి అంటె అందరు భాగస్వామ్యం అవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సెక్రెటరీ సత్తిబాబు,జాన్ రమేష్, జోసెఫ్, కదుపుట్ల శ్రీను, దాలయ్య,పాల్, బలిరెడ్డి నాగేశ్వరరావు,గురవయ్య, కళ్యాణ్ చక్రవర్తి, లోవరాజు, ఆశీర్వాదం, త్రినాథ్,మూర్తి, మాటూరి రాము,పరమానందయ్య, విశ్వేశ్వరరావు, తిరుమల నగర అసోసియేషన్, సిద్ధార్థ నగర్ అసోసియేషన్, సానిటరీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జర్రెల ప్రాథమిక ఆసుపత్రికి సొంత నిధులతో బెడ్లు వితరణ

**అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచెల రామకృష్ణ**





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయుడు లోచల రామకృష్ణ తన సొంత నిధులతో సుమారు 20వేల రూపాయలు వెచ్చించి బెడ్లను కొని ఆసుపత్రికి వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా లోచల రామకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం ఆసుపత్రిని సందర్శించినప్పుడు రోగులు పడుకునే బెడ్లు అధ్వానంగా ఉన్నాయని, అక్కడ పడుకుంటే రోగులు అసౌకర్యానికి గురి అవుతూ ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని చాలామంది రోగులు తన దృష్టికి తీసుకొని వచ్చారని,మనసు చలించి సుమారు 20వేల రూపాయలతో బెడ్లనుకొని ఆసుపత్రికి వితరణగా ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ తో పాటు స్థానిక సర్పంచ్,ఎంపీటీసీలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01:**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పింఛన్ ల పంపిణీ కార్యక్రమం 65 వ వార్డులో ఉత్సాహంగా సాగింది.తెల్లవారు జాము ఆరో గంటకి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరీ ఫించన్ సొమ్మును అందజేశారు.ఎమ్మెల్యే,రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచన మేరకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పర్యవేక్షణలో వార్డు నాయకులు,సచివాలయ సిబ్బంది,ఆర్పీలు దగ్గరుండి పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ పింఛన్లను అందజేయడం జరుగుతుంది అన్నారు.వృద్ధులు,వితంతువులు,దివ్యా%శీ%గులు,ఒంటరి మహిళలు ఇలా లబ్ధిదారులకు ప్రతి నెలా ఒకటో తారీఖున ఉదయం ఆరింటికే ఇళ్లకు వెళ్లి పింఛన్ అందజేస్తున్నామని చెప్పారు.లబ్ధిదారుల్లో భరోసాన్నిచ్చే%శీ%దుకే కూటమి నేతలంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొ%శీ%టున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు,సింగంపల్లి దేముడు,కాకి స్వరూప రాణి,వెంకటేశ్వరరావు,భాజపా,జనసేన,తెదేపా నాయకులు,సచివాలయ సిబ్బంది,ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# 66వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీ





**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 01:**మహావిశాఖ నగరపాలక సంస్థ 66 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గాజువాక శాసనసభ్యుడుపల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు . లబ్ధిదారులు కూటమి ప్రభుత్వాన్ని ఇచ్చిన మాట ప్రకారము ఒకటో తారీఖున పెన్షన్లను పంపిణీ చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయంలో మెలుకువలు గురించి వివరించిన ఏవో





**సాంకేతిక పరిజ్ఞానం అందుపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించాలి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో జీకే వీధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులకు వ్యవసాయ మెలుకువలను వివరించారు. ఉదయం జీకే వీధిలో, మధ్యాహ్నం చిన్నజడుమూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందుపుచ్చుకొని అధిక దిగుబడుల సాధనకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో మెలకువలను గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మండల టిడిపి అధ్యక్షులు ముక్కలి రమేష్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు బత్తుల సిద్ధార్థ మార్క్ అంపురంగి చంటిబాబు, అంపురంగి రాజారావు,మొట్టడం వెంకటేష్, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# "గాంమల్లుదొర " వారసులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామలవరలక్ష్మి**



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్1:**

మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరుడైన, తొలిఎంపీ గాం మల్లుదొర వారసులను గుర్తించి, వారిని ప్రభుత్వం తగువిధంగా ఆదుకోవాలని అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మండలంలోని మర్రివాడ పంచాయతీ, గుడ్లపల్లి గ్రామం వెళ్లి, గాంమల్లుదొర మనవరాళ్లయిన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మి కుటుంబీకులతో ఆమె చర్చించారు. తమను ప్రభుత్వం గానీ, మరేతర సంఘంగానీ గుర్తించలేదని, గాం మల్లుదొర మనవరాళ్లయిన తాము ప్రస్తుతం ఆదరణకు నోచుకోక దుర్భరజీవితం గడుపుతున్నామని ఈ సందర్భంగా మల్లుదొర వారసులైన కొప్పుల చంద్రావతి, పొత్తూరు లక్ష్మి కుటుంబీకులు వాపోయారు. ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తమ సమస్యను విన్నవించామని, తమ వంశవృక్షం కూడా సమర్పించామని తెలిపారు. దీనికి స్పందించిన శ్యామల వరలక్ష్మి ఆ వారసుల సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి గిరిజన సేవా సంఘం సభ్యుడు మాకాడ బూర్గులయ్య పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విజయ దుర్గ దేవి దసరా ఉత్సవాలు

**కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ చైర్మన్ దొడ్డి రమణ**






**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 01:**జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ లో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలకు సంబందించి కరపత్ర ఆవిష్కరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, పెంటకోట నాగేశ్వరరావు, మిత్రని అప్పల రెడ్డి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతిప్ చంద్ర నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. ముఖ్య నాయకులు మాట్లాడుతూ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఎంతో చక్కగా నిరసిస్తారని. అలాగే తొమ్మిది రోజులు అమ్మవారిని ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా అలంకరణ జరగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆరవ తేదీ ఉదయం 8 గంటల నుండి సుదర్శన హెూమం జరుపబడును ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని పూజా కార్యక్రమాలలో హాజరయ్యి వేయడం జరిపించుకుంటారని స్వామి వారి కృపతో ఆపిల్ అవుతారని ఇంత మంచి కార్యక్రమానికి మమ్మలను ఆహ్వానించడం చాలా సంతోషకరమైన వారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ కొండలరావు, బి. ఉషారాణి, కె. జానకి, హిమజ, వరలక్ష్మి, చిట్టెమ్మ, నాగమణి, కే భవాని, స్వాతి, మంగమ్మ, సంతు, వై చిన్నమ్మలు, ఏ.కాంతమ్మ, కె. లక్ష్మమ్మ, ఎం.గవర్ లక్ష్మి,జి. పద్మావతి, చాముండేశ్వరి, జి .కుమారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# బ్రహ్మోత్సవాల తర్వాతే పాలక మండలి..?

**తిరుమల, అక్టోబరు 1 , పెన్ పవర్:** ఏపీలో నామినేటెడ్ పదవుల కోలాహలం మొదలై వారం గడుస్తోంది. గత వారం 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను, పాలక మండలి సభ్యుల్నినియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల్లో టిక్కెట్లు దక్కని నాయకులు, పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారి అనుభవం, సామర్థ్యానికి తగ్గ పోస్టుల్లో నియమించారు. ఈ క్రమంలో రాష్ట్ర స్థాయి ప్రతినిధులు, కీలకమైన పదవుల నియామకంపై మాత్రం ఉత్కంఠ కొనసాగుతోంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశం మొత్తం గుర్తింపు ఉన్న పదవుల్లో ఒకటైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ పదవిపై ఉత్కంఠ వీడటం లేదు. గత వారమే టీటీడీ ఛైర్మన్ నియామక ప్రక్రియ కొలిక్కి వస్తుందని విస్తృతంగా ప్రచారం జరిగినా చివరి నిమిషంలో అది ఆగిపోయింది. టీటీడీ ఛైర్మన్, పాలక మండలి సభ్యత్వాల కోసం కూటమి నేతల్లో తీవ్రమైన పోటీ నెలకొంది. ఇప్పటికే కొన్ని పేర్లు విస్తృతంగా ప్రచారం జరిగినా టీటీడీ ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనసులో ఏముందో మాత్రం బయట పెట్టడం లేదు.టీటీడీ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న ప్రముఖుల్లో పలువురికి టీడీపీ బాధ్యులు వేర్వేరుగా హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇది కూడా టీటీడీ నియామకం కొలిక్కి రాకపోవడానికి కారణమని చెబుతున్నారు. మరోవైపు తిరుమలలో కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో ఆలయ నిర్వహణ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కల్తీ నెయ్యి వ్యవహారంతో తిరుమల వ్యవహారాలను ప్రక్షాళన చేయాలని కూటమి పార్టీలు బలంగా భావిస్తున్నాయి. మరోవైపు టీటీడీ బాధ్యతల్ని తమకు అప్పగించాలని బీజేపీ కోరినట్టు తెలుస్తోందిటీటీడీ పాలక మండలి సభ్యత్వాల కోసం ఏకంగా ఆ పార్టీకి దాదాపు 250దరఖాస్తులు



వచ్చినట్టు చెబుతున్నారు. టీటీడీ పాలక మండలిలో గరిష్టంగా 23మందికి మించి సభ్యులుగా నియమించే అవకాశం ఉండదు. జనసేన, టీడీపీల నుంచి కూడా తీవ్రమైన పోటీ ఉంది. ఓ దశలో పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు పేరు కూడా టీటీడీ ఛైర్మన్ రేసులో వినిపించింది. ఈ ప్రచారాలను పవన్ తోసిపుచ్చారు. నామినేటెడ్ పదవుల వ్యవహారంలో తనపై తీవ్రమైన ఒత్తిడి ఉందని మాత్రం పవన్ స్పష్టం చేశారు. టీటీడీ సభ్యత్వాలు, పదవులు కోసం తనను ఒత్తిడి చేయొద్దని బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.కలియుగ ప్రత్యక్షదైవమైన వేంకటేశ్వరుడి సన్నిధిలో జరుగుతున్న పరిణామాలను గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న నేపథ్యంలో తిరుమల వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అదే సమయంలో కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరేలా అందరికి అమోద యోగ్యమైన వ్యక్తిని టీటీడీ ఛైర్మన్ పదవిలో నియమించే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రచారంలో ఉన్న పేర్లతో పాటు మరికొన్ని పేర్లను కూడా ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.టీటీడీ ఛైర్మన్ పదవికి గౌరవాన్ని తీసుకురావడంతో పాటు, పరిపాలనా వ్యవహారాల్లో అనుభవం ఉన్న వారు, రాజ్యాంగ పదవుల్లో పని చేసిన అనుభవం ఉన్న వారిని కూడా టీటీడీ ఛైర్మన్ గా నియమించే అవకాశాలపై సన్నిహితులతో ముఖ్యమంత్రి చర్చిస్తున్నారు. టీటీడీ నిర్వహణలో భక్తిభావం మాత్రమే ఉండాలి. రాజకీయాలకు ఆస్కారం ఉండకూడదని ముఖ్యమంత్రి ఉద్దేశంగా ఉందని చెబుతున్నారు. ప్రతిపక్షాలకు, రాజకీయ ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చేలా నియామకాలు లేకుండా చూడాలని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో తిరుమల వేంకటేశ్వర స్వామి భక్తులుగా ఉన్న ప్రముఖుల పేర్లను పరిశీలిస్తున్నారు. గతంలో టీడీపీలో ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన వారు, సినీ ప్రముఖుల పేర్లను కూడా టీటీడీ ఛైర్మన్ పదవికి పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. సామాజిక సమీకరణల్లో భాగంగా అన్ని సామాజిక వర్గాలకు కూడా పాలకమండలిలో ప్రాధాన్యత ఉండేలా పాలక మండలిని ప్రకటించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. తిరుమల బ్రహ్మోత్సవాలకు ముందే పాలకమండలిని ప్రకటిస్తారా లేదా అనే దానిపై స్పష్టత లేదు.

# లైట్ తీసుకున్న కొడాలి, వల్లభనేని



**విజయవాడ, అక్టోబరు 1, పెన్ పవర్:** శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం వైసీపీని కుదిపేస్తుంది. అసలే ఓటమి భారం ఒకవైపు.. మరోవైపు కీలక నేతల వలసలతో కుంగిపోతున్న ఆ పార్టీ తిరుమల వ్యవహారంలో తనను తాను డిఫెండ్ చేసుకోవడానికి నానా పాట్లు పడుతుంది. దానిపై రెండు సార్లు మీడియా ముందుకొచ్చిన మాజీ సీఎం జగన్ తాను క్రిస్టియన్‌నని ఒప్పుకున్నారు. తిరుమలకు వస్తానని ప్రకటించిన ఆయన డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టపడక ఏవేవో కారణాలు చెప్పి ఆ యాత్రను కాన్సిల్ చేసుకున్నారు. ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆలయాల్లో పూజలు చేయాలని పిలుపునిచ్చారు.. అయితే ఆయనకు వీరవిధేయులే దాన్ని పాటించకపోవడంపై పార్టీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.తిరుమల లడ్డూ కల్తీ వివాదం వ్యవహారం ముదురుతూ వైసీపీ అందరికీ టార్గెట్ అవుతుంది. దాంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ డ్యామేజ్ కంట్రోల్ చర్యలు మొదలుపెట్టాలని చూశారు. తిరమల స్వామి వారిని దర్శనానికి వస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొండ మీదకు వస్తే ఆయన్ను అధికారులు ఎవరూ డిక్లరేషన్ కోరలేదు. అప్పట్లో హిందూ సంఘాలు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు చేసిన డిమాండ్లు ఎవరూ పట్టించుకోలేదు. బ్రహ్మోత్సవాలకు జగన్ వచ్చిన సమయంలో దానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగినా నాటి ఛైర్మన్‌తో పాటు పలువురు మాజీ మంత్రులు విపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే ఈ సారి డిక్లరేషన్ సమర్పించిన తర్వాతే దర్శనం చేసుకోవాలన్న డిమాండ్ గట్టిగా వినిపించింది.జగన్ తిరుమల యాత్రకు తనకు అనుమతి లేదని నోటీసులు ఇచ్చారని ఇంకేవేవో కారణాలు చెప్పి యాత్రను కాన్సిల్ చేసుకున్నారు. అయితే వివిధ వర్గాల నుంచి పెరుగుతున్న ఒత్తిడితో తన మతం గురించి ప్రస్తావించారు. గతంలో తాను హిందువునే అని చెప్పుకున్న జగన్.. ఇప్పుడు నాలుగు గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని ఒప్పుకున్నారు.అయితే డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టపడని జగన్ తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆ క్రమంలో ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని.. ఆ పూజల్లో వైసీపీ నేతలంతా పాల్గొనాలని జగన్ పిలుపునిచ్చారు. తిరుమల పవిత్రతకు చంద్రబాబు భంగం కలిగించారని.. అందుకే పాప ప్రక్షాళన పేరుతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తామన్నారు వైసీపీ నేతలు.వైసీపీలో జగన్ మనసెరిగి పనిచేసే నాయకులు చాలా మందే ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడ జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చే వీరవిధేయులకు కొదవ ఉండేది కాదు. గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని అలాంటి వారిలో ముందుండే వారు. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఓడిపోతున్నారని ఒకవేళ గెలిస్తే బూట్లు తుడుస్తూ ఆయన కాళ్ల దగ్గర పడుంటానని భీభత్సమైన ఛాలెంజ్ చేశారు .. అయితే ఫలితాల తర్వాత గుడివాడ ప్రజలకే పెద్దగా కనిపించడం మానేశారు. తాజాగా వైసీపీ జిల్లా సమీక్షా సమావేశానికి హాజరైన కొడాలి నాని సిట్ విచారణను తప్పుపడుతూ చంద్రబాబు, లోకేష్‌లపై విమర్శలు గుప్పించారు.జగన్ కోసమే పుట్టినట్లు ఉంటుంది కొడాలి నాని వ్యవహారతీరు .. ఎప్పుడూ బొట్టు పెట్టుకుని, మెడ నిండా రుద్రాక్షలతో కనిపించే ఆయన జగన్ పిలుపు మేరకు ఎక్కడా పూజలు చేయలేదు. ఏ ఆలయాన్ని సందర్శించలేదు. ఇక మరో ముఖ్య నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ .. టీడీపీ నుంచి గన్నవరం ఎమ్మెల్యేగా 2 సార్లు గెలిచిన వంశీ రెండో సారి గెలవగానే కొడాలి నాని వెంట వెళ్లి జగన్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు .. ఇక అప్పటి నుంచి టీడీపీ అధినేతని టార్గెట్ చేస్తూ జగన్ పట్ల విధేయత చాటుకుంటూ వచ్చారు. గెలిచాక ఎవరికీ కనిపించకుండా పోయిన వంశీ కూడా తాజాగా కొడాలినానితో కలిసి వైసీపీ ఆఫీసులో కనిపించారు. ఆయన కూడా ఎక్కడా పూజలు నిర్వహించిన దాఖలాలు కనిపించపోవడంతో వైసీపీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.తిరుమల వెంకటేశ్వరుడిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టం లేక జగన్ ఏకంగా తన తిరుమల యాత్రనే రద్దు చేసుకున్నారు. పాప ప్రక్షాళన పూజలకు తిరుమల వెళ్తానన్న ఆయనే దాన్ని క్యాన్సిల్ చేసుకోవడంతో కొడాలి నాని, వల్లభనేని వంశీ కూడా దాన్ని లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తన తిరుమల యాత్ర రద్దు అయినా.. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు ఆలయాల్లో పూజలు చేయాలని జగన్ సూచించారు. దాంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వైసీపీ నేతలు ఆలయాల్లో హడావుడి చేశారు.అయితే జగన్ ఆదేశాలను కొడాలి నాని, వల్లభనేని వంశీ కనీసం పట్టించుకోలేదు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఆయన మెప్పు కోసం బూతులు, దాడులు, దౌర్జన్యాలతో రెచ్చిపోయిన ఆ ఇద్దరు ఎన్నికలలో పార్టీ ఓటమి తరువాత పూర్తిగా మౌనం వహించారు. ఎంతో అత్యవసరమైతే తప్ప అసలు రాష్ట్రంలోనే కనిపించడం లేదు. తాజాగా తాడేపల్లిలో జగన్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ రివ్యూ మీటింగ్ కు వారిద్దరు హాజరయ్యారు. ఆ సమావేశం తరువాత కొడాలి నాని మీడియాతో మాట్లాడినా ఆయన మాటల్లో మునుపటి ఫైర్ కనిపించలేదు. తెలుగుదేశం, చంద్రబాబుపై విమర్శలు చేయాలి కనుక చేస్తున్నా అన్నట్లుమాట్లాడి మమ అనిపించారు.వల్లభనేని వంశీ అయితే మీడియా ముందు నోరెత్తే ధైర్యం కూడా చేయలేదు. పక్కనున్న మాజీ మంత్రులు నానిలు ఇద్దరు మాట్లాడమని అడిగినా నో అనేశారు. తప్పక వచ్చినట్లు తాడేపల్లి నుంచి డైరెక్ట్‌గా హైదరాబాద్ వెళ్లిపోయారు. కనీసం సొంత నియోజకవర్గం గన్నవరం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటమి తర్వాత సొంత నియోజకవర్గాల్లో కేడర్‌ని గాలికి వదిలేసిన ఆ ఇద్దరు ఇప్పుడు జగన్ విషయంలో కూడా డోంట్ కేర్ అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అదే ఇప్పుడు కృష్ణా జిల్లా పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# ప్లాన్ బీలో జనసేన..

**విజయవాడ, అక్టోబరు 1, పెన్ పవర్:** ఏపీలో జనసేన పార్టీ రోజురోజుకు బలోపేతమవుతోందా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పార్టీ క్యాడర్ ను పెంచుకోవడంలో జనసేన ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పవచ్చు. ఏపీలో కూటమి విజయంలో జనసేనదే కీలక పాత్ర అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే అందుకు కృతజ్ఞతగా.. సీఎం చంద్రబాబు కూడా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. అయితే పాలనా పరమైన అంశాలపై దృష్టి సారించిన పవన్.. పార్టీ క్యాడర్ బలోపేతం చేసుకొనేందుకు కూడా కసరత్తు ప్రారంభించారనే చెప్పవచ్చు. అందులో భాగంగా ఇటీవల పలువురు వైసీపీ నేతలు జనసేన పార్టీలో చేరగా.. వారిని సాదరంగా ఆహ్వానించారు పవన్. ఇప్పటికే బీజేపీ మద్దతు గల జనసేన పార్టీ క్యాడర్ పెంచడంపై వెనుక ఉన్న రహస్యంపై రాజకీయ విశ్లేషకులు చర్చలు సాగిస్తున్నారు.ఏపీ ఎన్నికల సమయంలో ఎలాగైనా వైసీపీని గద్దె దింపడమే లక్ష్యంగా.. జనసేన అధ్యక్షులు పవన్ పూర్తి స్థాయిలో ప్రయత్నించి సఫలమయ్యారు. ఎన్నికల ముందు వరకు బీజేపీతో జతకట్టిన పవన్.. ఎన్నికల సమయానికి టీడీపీని సైతం కలుపుకొని కూటమిగా బలపడ్డారు. ఆ తర్వాత ఎన్నికల ఫలితాలు ఊహించని రీతిలో కూటమికి విజయాన్ని అందించాయి. ఈ ఎన్నికల్లో జనసేన 22 కి 22 స్థానాలు దక్కించుకోవడంతో పార్టీ క్యాడర్ లో ఆనందానికి అవధుల్లేవు. అలాగే రాష్ట్రంలో జనసేనకు ప్రజల మద్దతు ఉందన్న ధీమా సైతం నాయకుల్లో వ్యక్తమైంది. అయితే ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్.. జనసేన క్యాడర్ పై దృష్టి సారించారు. ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన వైసీపీ నుండి ప్రస్తుతం వలసల పర్వం సాగుతోంది. అయితే పార్టీ మారాలనుకున్న వారు.. టీడీపీ వైపు కాకుండా జనసేన వైపుకు మాత్రమే చూడడం విశేషం. టీడీపీ క్యాడర్ నుండి వ్యతిరేక పవనాలు వీస్తున్న క్రమంలో వైసీపీ నేతలను టీడీపీ అధిష్టానం పార్టీలోకి తీసుకొనేందుకు విముఖత చూపిస్తోంది. కానీ జనసేన మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా.. వైసీపీ నేతలకు పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలుకుతోంది.ఇలా చేరికలతో జనసేన బలోపేతం అవుతుండగా.. క్షేత్రస్థాయిలో జనసేన, టీడీపీ ఛోటా నాయకుల మధ్య అక్కడక్కడా కొంత విభేదాలు బయట పడుతున్నాయి. దీనికి ఉదాహరణే ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని చేరిక. అక్కడ స్థానికంగా టీడీపీ నేతలు వ్యతిరేకిస్తున్నా.. జనసేనలో చేరారు బాలినేని. ఆయన చేరికతో ప్రకాశం జిల్లాలో కొంత టీడీపీ, జనసేన నేతల మధ్య విభేదాలు బయట పడ్డాయి. ఇలా క్షేత్రస్థాయిలో జనసేన చేరికల ఎఫెక్ట్ కనిపిస్తోంది. జనసేన బలోపేతం కావడం పవన్ లక్ష్యం కాగా.. దీని వెనుక వేరే కారణాలు ఉన్నాయా అనేది విశ్లేషకుల అంచనా. ఇప్పటికే బీజేపీతో దోస్తీ గల పవన్ క్యాడర్ ను పెంచుకుంటే బీజేపీకి కూడా రాష్ట్రంలో బలం చేకూరుతుంది.



అలాగే హిందుత్వ వాదాన్ని ఇటీవల పవన్ ఎక్కువగా వినిపిస్తున్నారు. అంటే బీజేపీ నుండి వచ్చిన ఆదేశాలతోనే పవన్? పార్టీ బలోపేతంపై దృష్టి సారించి, హిందుత్వ వాదాన్ని ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్న ప్రచారం సాగుతోంది.ఇలా జనసేన బలోపేతం కావడం టీడీపీ కొంత మైనస్ అనుకున్నా.. నెంబర్-2 ప్లేస్ లో ఉన్న పవన్ వచ్చే ఎన్నికల సమయానికి నెంబర్-1 అయ్యేలా పావులు కదుపుతున్నారా అనే చర్చలు జోరందుకున్నాయి. ఏదిఏమైనా బీజేపీతో సూపర్ దోస్తీ గల పవన్.. మున్ముందు ఏ అంచనాలతో పార్టీని బలోపేతం చేసుకుంటున్నారో కానీ.. టీడీపీకి మాత్రం క్షేత్రస్థాయిలో కొత్త తలనొప్పులు తెస్తుందన్న అభిప్రాయం టీడీపీ నేతల గుండా వినిపిస్తోంది. జనసేన బలాన్ని అందిపుచ్చుకొని బీజేపీ రాష్ట్రంలో అధికారిక పాగా వేయాలని ప్లాన్-బి అమలు చేస్తే.. పవన్ కి సీఎం సీటు ఖాయమే. మరి ఆ దిశ ఈ రెండు పార్టీల అడుగులు పడుతున్నాయా అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

## ఆ ముగ్గురికే రాజ్యసభ...



**హైదరాబాద్, అక్టోబరు 1, పెన్ పవర్:** బంపర్ మెజార్టీతో గెలిచినా రాజ్యసభ ప్రాతినిధ్యం లేదు. టీడీపీ నేతలు రాజ్యసభలో అడుగు పెట్టాలంటే మరో రెండుమూడేళు వెయిట్ చేయకతప్పని పరిస్థితి. సరిగ్గా ఇదే సమయంలో ముగ్గురు ఫ్యాన్ పార్టీ రాజ్యసభ సభ్యులు..రిజైన్ చేశారు. సీఎం చంద్రబాబు బాబు మార్క్ పాలిటిక్స్‌తో ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి.మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మూడు సీట్లు ప్రస్తుతం ఏపీ అసెంబ్లీలో ఉన్న బలంగా ఉన్న టీడీపీ కూటమికే దక్కనున్నాయి. దీంతో ఇప్పుడు పెద్దల సభకు వెళ్లే ఆ ముగ్గురు కూటమి నేతలు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.ఏపీ నుంచి 11 మంది వైసీపీ నేతలనే ఎంపీలుగా ఉన్నారు. మొత్తం కోటా అంతా వైసీపీతో భర్తీ అయింది. దాంతో టీడీపీకి ప్రాతినిధ్యం లేదు. ఈ పరిణామంతో నిరాశ చెందిన టీడీపీ అధికారంలోకి రాగానే తన మార్క్ పాలిటిక్స్‌తో పావులు కదిపింది. దానికి తగినట్లుగా వైసీపీ నుంచి రియాక్షన్ వచ్చింది. జగన్ ఎవరి మీద అయితే నమ్మకంతో పదవులు ఇచ్చారో వారే ఫ్యాన్ పార్టీకి బైబై చెప్పి మరీ సైకిలెక్కేందుకు రెడీ అయ్యారు.తమ పదవులను వదిలేసుకున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు సైకిల్ ఎక్కాలనుకుంటే.. ఆర్.కృష్ణయ్య మాత్రం బీజేపీలోకి వెళ్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే ఈ మూడు ఖాళీల్లో చంద్రబాబు ఎవరిని తీసుకుంటారనేది చర్చకు దారి తీసింది. మూడు సీట్లు ఖాళీగా ఉంటే నాలుగురైదుగురు నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. టీడీపీకి దక్కే స్థానాల కోసం ఇటీవల ఎన్నికల్లో సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు పేర్లు వినిపిస్తున్నాయి.ప్రచారంలో ఎందరి పేర్లున్నా..పెద్దల సభకు వెళ్లే ఆ ముగ్గురిని చంద్రబాబు సెలెక్ట్ చేశారని తెలుస్తోంది. టీడీపీకి రెండు ఎంపీలు, జనసేనకు ఒకటి ఇస్తున్నారని అంటున్నారు. ఆ విధంగా తొలిసారి జనసేన పెద్దలసభలో అడుగు పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. టీడీపీ రెండు, జనసేన ఒకటి తీసుకుంటే బీజేపీ పరిస్థితి ఏంటన్నదానిపై క్లారిటీ లేదు. అయితే బీజేపీకి ఈసారికి నచ్చచెబుతారని ఎమ్మెల్సీ కోటాలో చాన్స్ ఇస్తారని అంటున్నారు.ఇక టీడీపీ దక్కే సీట్లలో ఒకటి మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కి, మరొకటి విజయనగరం జిల్లాకు చెందిన కేంద్ర మాజీమంత్రి, సీనియర్ టీడీపీ నేత అశోక్ గజపతిరాజుకు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. క్షత్రియ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని అశోక్ గజపతి రాజును తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఇక గల్లా జయదేవ్ వంటి వారు పెద్దలసభలో అవసరమని చంద్రబాబు భావిస్తున్నారట.ఇక జనసేనకు దక్కే ఒకే రాజ్యసభ సీటులో.. నాగబాబును రాజ్యసభకు పంపాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు నేతలు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో నాగబాబు అనకాపల్లి లోక్‌సభ సీటును ఆశించారు. కూటమి పొత్తుల్లో భాగంగా..అనకాపల్లి నుంచి బీజేపీ సీఎం రమేశ్‌కు టికెట్ ఇచ్చారు.అప్పుడు నాగబాబు సీటు త్యాగం చేశారు కాబట్టి ఇప్పుడాయనకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పిస్తారని అంటున్నారు. ఇలా మూడు ఎంపీ సీట్లకు గానూ అభ్యర్థులతో సహా ఎంపికలు పూర్తి అయ్యాయని చర్చ జరుగుతోంది. ఇక ఎన్నికల నోటిఫికేషన్ రావడమే ఆలస్యం ఈ ముగ్గురు నామినేషన్లు వేస్తే ఏకగ్రీవం కావడమే కూడా కన్ఫామే అంటున్నారు కూటమి నేతలు.

## తెగని ధర్మవరం పంచాయితీ.....




**అనంతపురం, అక్టోబరు 1, పెన్ పవర్:** ధర్మవరం.. ఈ నియోజకవర్గం ఆసక్తికర రాజకీయాలకు కేరాఫ్. ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ ఇష్యూతో ధర్మవరంలో ఆ రెండు పార్టీల మధ్య గ్యాప్ క్రియేట్ చేస్తుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లిఖార్జునను తీసుకురావడం..లోకల్ టీడీపీ క్యాడర్‌కు..లీడర్లకు నచ్చడం లేదు. ధర్మవరం బీజేపీ ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి సత్యకుమారే మల్లిఖార్జునను తిరిగి మున్సిపల్ కమిషనర్‌గా తెచ్చారని మండిపడుతున్నారు టీడీపీ నేతలు.ప్రస్తుత ధర్మవరం మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున..గత వైసీపీ హయాంలో కూడా మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అక్రమాలకు మల్లిఖార్జున అండగా నిలిచారని..మున్సిపల్ కమిషనర్ సహకారంతో కేతిరెడ్డి రెచ్చిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మల్లిఖార్జున తమను ఎంతో ఇబ్బంది పెట్టారని ఆగ్రహంతో ఉంది టీడీపీ క్యాడర్.వైసీపీ కండువా కప్పుకుంటేనే పనులు చేసి పెడతానని హింసించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్షంగా వ్యవహరించారని, నామినేషన్లు కూడా వేయనీకుండా అడ్డుకున్నారని..అలాంటి వ్యక్తికి మంత్రి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కష్టపడి గెలిపిస్తే తమ మాటను లెక్క చేయకుండా..అపోజిషన్‌లో ఉన్నప్పుడు తమను ఇబ్బందిపెట్టిన అధికారిని తిరిగి తీసుకొస్తారా అంటూ మండిపడుతున్నారు టీడీపీ నేతలు.ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున నియామకం కూటమిలో అసంతృప్తికి కారణమైంది. ఈ నియామకాన్ని ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే లేటెస్ట్‌గా ధర్మవరం మున్సిపల్ ఆఫీస్‌లో మంత్రి సత్యకుమార్ రివ్యూ మీటింగ్ పెట్టారు. దీనికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కూడా హాజరయ్యారు.అప్పటికే ఆగ్రహం మీదున్న టీడీపీ శ్రేణులు కమిషనర్‌ను లోపలికి వెళ్లకుండా అడ్డుకునేందుకు రెడీ అయ్యారు. విషయం తెలుసుకున్న సత్యకుమార్ ఎన్డీయే కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున మంత్రి క్యాంప్ ఆఫీస్‌కు చేరుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి క్యాంప్ ఆఫీస్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు కమిషనర్ మల్లికార్జునను వెనుక గేట్ నుంచి బందోబస్తుతో పంపించేశారు.టీడీపీ నేతల రచ్చ ఇలా ఉంటే మంత్రి సత్యకుమార్..మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెనకేసుకొచ్చారు. ఆయన సమర్థుడైన అధికారని.. ధర్మవరం అభివృద్ధికి అతడిలాంటి అధికారి అవసరమన్నారు. గత ప్రభుత్వంలో పనిచేశారన్న కారణంతో కొన్ని పార్టీల నేతలు మున్సిపల్ ఛైర్మన్ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారని..ఇది మంచి పద్ధతి కాదంటున్నారు. అధికారులకు రాజకీయాలను ఆపాదించకూడదన్నారు సత్యకుమార్.మరోవైపు ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ నియామకాన్ని వ్యతిరేకించిన పరిటాల శ్రీరామ్.. మంత్రికి అన్ని విషయాలు వివరించామంటున్నారు. మున్సిపల్ కమిషనర్ తీరుతో గతంలో చాలా ఇబ్బందులు పడ్డామని.. వైసీపీ హయాంలో జరిగిన అంశాలకు మల్లికార్జునకు సంబంధం ఉందంటున్నారు.ఈ విషయాలన్నీ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లామని.. అన్ని అంశాలను పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు కలిసే ఉన్నాయని..చిన్న చిన్న ఇబ్బందులున్నా.. అంతా సెట్ అవుతుందని చెప్పుకొచ్చారు. ఓవరాల్‌గా ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ ఇష్యూ బీజేపీ వర్సెస్ టీడీపీ అన్నట్లుగా మారిపోయింది. ఎట్టి పరిస్థితుల్లో మల్లిఖార్జున నియామకాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదంటున్నారు లోకల్ టీడీపీ లీడర్లు. ఇది ఎటుదారి తీస్తుందోమోనన్న చర్చ జరుగుతోంది.

# ఇంగ్లాండ్‌ను మించిన విధ్వంసం.. 52 ఓవర్లలో టీమిండియా టెస్ట్ విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్ లో ఇంగ్లాండ్ జట్టుకు దూకుడుగా ఆడతారనే పేరుంది. బజ్ బాల్ గేమ్ అంటూ ప్రపంచానికి కొత్త ఫార్ములా కనిపెట్టి టెస్టులపై ఆసక్తి పెంచారు. ఫలితం ఎలాగున్నా ఇంగ్లాండ్ ఆట తీరులో మార్పు రాలేదు. అయితే భారత్ మాత్రం ఇంగ్లాండ్ ను మించిపోయే ఆట ఆడింది. కాన్పూర్ టెస్టులో బంగ్లాదేశ్ పై విజయం కోసం రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి కేవలం 52 ఓవర్లలో విజయాన్ని సాధించడం ప్రస్తుతం సంచలనంగా మారుతుంది. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 34.4 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఇన్నింగ్స్ రన్ రేట్ 8కి పైగా ఉండడం విశేషం. మ్యాచ్ గెలుపు కోసం ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి విధ్వంసకర ఆట తీరుతో బంగ్లా బౌలర్లను చితక్కొట్టారు. వచ్చిన వారు వచ్చినట్టు చెలరేగి టీ20 గేమ్ ఆడారు. దీంతో బంగ్లాను త్వరగానే రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు ఆహ్వానించింది. రెండో ఇన్నింగ్స్ బౌలర్ల చెలరేగడంతో 146 పరుగులకే కుప్పకూలారు. ఆ తర్వాత 95 పరుగుల లక్ష్యానికి కూడా ఎక్కువ సమయం తీసుకోలేదు. 6 రన్ రేట్ తో మ్యాచ్ ను ఫినిష్ చేశారు. తొలి మూడు రోజులు వర్షం కారణంగా 35 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైం ది. రెండు రోజుల్లో ఫలితం ఆసాధ్యమని అంద రూ భావించారు. అయితే భారత్ అసాధారణ పోరాటంతో చివరి రోజు మ్యాచ్ మూడో సెషన్ కు వెళ్లకుండానే పూర్తయింది. రోజున్నరలోనే అద్భుతం చేశారు. ఇంగ్లాండ్ కంటే దూకుడుగా భారత్ ఆడగలదని.. ఈ విషయాన్ని మరోసారి భారత్ నిరూపించిందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే చివరి రోజు బంగ్లాదేశ్ విధించిన 95 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు కోల్పోయి 14 ఓవర్లలో ఛేజ్ చేసింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (40), కోహ్లీ (24) జాగ్రత్తగా ఆడి భారత్ కు విజయాన్ని అందించారు. రోహిత్ (8), గిల్ (6) విఫలమయ్యారు. దీంతో భారత్ సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది. తొలి మూడు రోజుల తర్వాత డ్రా ఖాయమన్న దశలో చివరి రెండు రోజులు రోహిత్ సేన అసాధారణంగా పోరాడి గెలిచింది.

# ఆస్ట్రేలియా అండర్-19పై అత్యంత వేగంగా సెంచరీ.. 13 ఏళ్ల భారత ఆటగాడు వైభవ్ సంచలన రికార్డ్

## ఆస్ట్రేలియా అండర్-19తో చెన్నైలో అనధికారిక టెస్ట్

## 58 బంతుల్లో సెంచరీ నమోదు

## రెండు బంతుల తేడాతో మెయిన్ అలీ ఆల్‌టైం రికార్డు మిస్

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత అండర్-19 ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సంచలనం సృష్టించాడు. చెన్నైలో నిన్న ఆస్ట్రేలియాపై జరిగిన అనధికార టెస్టు మ్యాచ్‌లో అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసి రికార్డు పుస్తకాల్లో తన పేరు నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ కేవలం 58 బంతుల్లోనే సెంచరీ నమోదు చేశాడు. 13 ఏళ్ల వైభవ్ తొలి రోజు సోమవారం మెరుపు వేగంతో 81 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. నిన్న రెండో రోజు 81 పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించిన వైభవ్ మొత్తంగా 58 బంతుల్లో తొలి సెంచరీ నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. రెండు బంతుల తేడాతో మొయిన్ అలీ ఆల్‌టైం రికార్డును చేజార్చుకున్నాడు. అండర్-19 టెస్టుల్లో శ్రీలంకపై 2005లో మొయిన్ అలీ 56 బంతుల్లోనే సెంచరీ చేశాడు.




# హిట్ మ్యాన్ కెప్టెన్సీ అదిరింది.. ఫీల్డ్ సెట్‌లో రోహిత్ మ్యాజిక్




**హైదరాబాద్ పెన్ పవర్:** కాన్పూర్ టెస్టులో చివరి రోజు రోహిత్ శర్మ తనదైన కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. బంగ్లాదేశ్ ను త్వరగా ఆలౌట్ చేయడంలో రోహిత్ తీసుకున్న నిర్ణయాలు.. చేసిన మార్పులు ఫలించాయి. ముఖ్యంగా ఫీల్డ్ సెట్ లో అదరగొట్టాడు. బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ మోమినుల్ హక్ కు అద్భుతమైన ఫీల్డ్ సెట్ ను విధించాడు. మోమినుల్ పదే పదే స్వీప్ షాట్ కు ప్రయత్నిస్తుంటే రోహిత్ తన వ్యూహాలను మార్చాడు. అశ్విన్ బౌలింగ్ లో చుట్టూ ఫీల్డర్లను ఉంచాడు. అటాకింగ్ ఫీల్డ్ సెట్ తో ఒత్తిడిలో పడేశాడు. స్లిప్, షార్ట్ కవర్, షార్ట్ లెగ్, లెగ్ స్లిప్ లో ఫీల్డర్లను ఉంచాడు. దీంతో మోమినుల్ హక్ తీవ్ర ఒత్తిడిలో లెగ్ స్లిప్ లో రాహుల్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సాధారణంగా లెగ్ స్లిప్ లో ఫీల్డర్ ను ఉంచడం అరుదు. కానీ రోహిత్ నిర్ణయం ఫలించింది. అంతేకాదు బౌలింగ్ కు జడేజాను సరైన సమయంలో తీసుకొచ్చాడు. అతను ఐదో రోజు తన తొలి ఓవర్లోనే రెండో బంతికి శాంతోను ఔట్ చేశాడు. దీంతో రోహిత్ పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తుంది. దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ రోహిత్ కెప్టెన్సీని కొనియాడాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే చివరి రోజు బంగ్లాదేశ్ విధించిన 95 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు కోల్పోయి 14 ఓవర్లలో ఛేజ్ చేసింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (40), కోహ్లీ (24) జాగ్రత్తగా ఆడి భారత్ కు విజయాన్ని అందించారు. రోహిత్ (8), గిల్ (6) విఫలమయ్యారు. దీంతో భారత్ సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది. తొలి మూడు రోజుల తర్వాత డ్రా ఖాయమన్న దశలో చివరి రెండు రోజులు రోహిత్ సేన అసాధారణంగా పోరాడి గెలిచింది.



SIIMA రెడ్ కార్పెట్‌పై టాలీవుడ్ స్టార్స్ స్టైలిష్‌గా కనిపిస్తారు

# నీల్ - ఎన్టీఆర్.. ఆంధ్రవాలా తరహాలోనే కానీ..



**హైదరాబాద్ పెన్ పవర్:** యంగ్ టైగర్ ఎన్టీఆర్ రాబోయే సినిమాల లైనప్ దేనికదే డిఫరెంట్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. కచ్చితంగా అంతకుమించి అనేలా ఉంటాయని ఇప్పటికే అనేక రకాల కథనాలు వైరల్ అయ్యాయి. ఇక 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా ఇప్పటికే భారీ అంచనాలు రేపుతోంది. అఫీషియల్ గా లాంచ్ అయిన ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనుల్లో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఒక పీరియాడిక్ డ్రామా అని ఒక హింట్ అయితే ఇచ్చారు. లేటెస్ట్ గా వినిపిస్తున్న మరొక టాక్ ఏమిటంటే.. ఈ చిత్ర కథనం బంగ్లాదేశ్ నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అలాగే ఈ కథలో ఎన్టీఆర్ బంగ్లాదేశ్ కు వలస వెళ్ళిన తెలుగు సమాజం కోసం నిలబడ్డ వ్యక్తిగా కనిపించబోతున్నారు. గతంలో ఆంధ్రావాలా సినిమా కూడా ముంబై బ్యాక్ డ్రాప్ లో ఇదే తరహా లైన్ తో వచ్చింది. ముంబైలో ఉండే తెలుగు వారి కోసం నిలబడే లీడర్ గా రెండు భిన్నమైన పాత్రల్లో ఎన్టీఆర్ నటించాడు. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. %ూశ్రీంశీ =ఝుఽ% – 'రోజా' ఫేం మధుబాల కుమార్తెలు.. ఇండస్ట్రీ షేకింగే! అయితే నీల్ యాక్షన్ డోస్ తో మరింత హై లెవెల్లో ఇలాంటి కథను చూపించగలడని టాక్. ఎన్టీఆర్ నటన చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందని, ఆ క్యారెక్టర్‌కి సంబంధించిన భారీ ఎమోషనల్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని తెలుస్తోంది. ఎన్టీఆర్‌ని మాస్ లుక్ లో పవర్‌ఫుల్ పాత్రలో చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అలాగే, ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ తన గత సినిమాలకు వర్క్ చేసిన బృందాన్ని కూడా ఈ సినిమాకి రిపీట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. రవిబస్రూర్ సంగీతం అందించనుండగా, భువన్ గౌడ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాకి మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మాణం బాధ్యతలు చేపట్టారు. %ూశ్రీంశీ =ఝుఽ% – అట్లీ మల్టీస్టారర్.. సెట్టయితే బీభత్సమే.. ఎన్టీఆర్ ఇటీవల 'దేవర' విజయంతో మంచి హిట్ కొట్టాడు, ఇప్పుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో మరో హిట్ కోసం సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం 'వార్ 2' షూట్‌లో బిజీగా ఉన్న ఎన్టీఆర్, ఈ కొత్త సినిమా కోసం త్వరలోనే షూటింగ్ షెడ్యూల్ ప్రారంభించనున్నాడు. ఇక ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. మరి బంగ్లాదేశ్ నేపథ్యంతో తెలుగు వలసలను ఆధారంగా తీసుకుని తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ డ్రామా ఎంతటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



ఓనమ్‌ను అందంగా జరుపుకుంటారు అందాలు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com